# రెడ్ల కుంట లిఫ్ట్‌ను త్వరగా పూర్తి చేయాలి




2వ పేజీలో..

**మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి**

కోదాడ, జూన్ 27, ప్రభాతవార్త: రెడ్లకుంట ఎత్తిపోతల పథకాన్ని ఈ సంవత్సరం అక్టోబర్ నాటికి పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 28, జూన్ 2025 | 16 పేజీలు


- ఇరిగేషన్ శాఖ పై గత పాలకుల నిర్లక్ష్యం
- సంవత్సరానికి 16000 కోట్ల మిత్తి కడుతున్నాం
- రైతుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది
- ఎత్తి పోతల పథకాల పనులు వేగవంతంగా, నాణ్యతగా జరగాలి
- జానపాడు, బెట్టేతండా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ పూర్తి అయితే పాలకీడు మండలం సస్యశ్యామలం
- రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి



## కృష్ణా, గోదావరి నదీ జలాల్లో న్యాయం జరిగేంత వరకు..

# పోరాటం

2 లో..

**పాలకవీడు, ప్రభాతవార్త :** కృష్ణ, గోదావరి జలాల పంపకంలో గత పాలకుల అశ్రద్ధ వల్ల తెలంగాణ రైతాంగానికి అన్యాయం జరిగిందని దానిని సరి చేసేందుకు తాము పోరాడుతున్నామని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పాలకీడు మండలం జానపాడు గ్రామంలో కృష్ణ నది పై నిర్మిస్తున్న జవహర్ జానపాడు లిఫ్ట్ ఇరిగేషన్, బెట్టేతండా గ్రామంలో మూసీనది పైన నిర్మిస్తున్న బెట్టేతండ స్కీం పనులను ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద పరిశీలించారు.

## పాఠశాలల్లో..

ఒక్కొక్క పాఠశాలలో ఒక క్లబ్ ఏర్పాటు




2 లో..

- జూలై 29 లోపు క్లబ్‌లు వేసేలా కార్యాచరణ
- ఏడు అంశాలపై ప్రచారం
- పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు చర్యలు
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో క్లబ్‌ల ఏర్పాటుపై దృష్టి సారించిన అధికారులు

# ఎకో క్లబ్‌లు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుంది. పర్యావరణము కాలుష్యం కాకుండా చూడాలి. పచ్చదనాన్ని పెంచినప్పుడు పర్యావరణం పరిరక్షించబడుతుంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడంతో పాటు పరిరక్షణ చర్యలు తీసుకుంటున్నారు. నర్సరీలలో వివిధ రకాల మొక్కలను పెంచి వన మహోత్సవంలో భాగంగా నాటుతున్నారు. ఇప్పటికే ఆయా శాఖలకు మొక్కలు నాటే లక్ష్యాలను కేటాయించారు.

2వ పేజీలో..



## క్వారీ కథనాలపై స్పందించిన..

# లోకాయుక్త

- వరుస కథనాలపై క్షేత్ర స్థాయిలో పరిశీలన
- బృందాలుగా ఏర్పడిన అధికారులు
- సుమారుగా 30 క్వారీలను సంరద్శించి తనిఖీలు
- కథనాల్లో పేర్కొన్న అంశాలపై లోతైన విచారణ
- లోకాయుక్త స్పందించడంతో ఉలిక్కి పడిన క్వారీ యజమానులు
- నోటీసులకు స్పందిచని అక్రమ క్వారీ నిర్వాహకులు
- లోతైన విచారణ నివేదికలను అందించాలని అధికారులకు లోకాయుక్త ఆదేశం
- దీంతోనైనా అక్రమ క్వారీల నిర్వాహణకు అడ్డుకట్ట పడేనా

### అక్రమాలపై నిగ్గు తేల్చాలంటూ ప్రజా పోరాట సమితి ఫిర్యాదులు

భువనగిరి/బొమ్మలరామారం, జూన్ 27 భువనగిరి క్వారీల నిర్వాహణ ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్న తీరుపై ఇటీవల వార్త దినపత్రికలో ప్రచురితమైన

## చెరువులు, కుంటలలో ఆక్రమణలకు పాల్పడితే కేసులు నమోదు చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త జూన్ 27 చెరువులు, కుంటల్లో ఆక్రమణలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం



2వ పేజీలో..

## కృష్ణ గోదావరి నది జలాల లో న్యాయం జరిగే అంత వరకు పోరాటం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత పాలకులు పదేళ్ల నిరక్ష్యం చేయటంతో కృష్ణ నదిలో 811 టి యమ్ సి లలో ఆంధ్ర కి 599 టి యమ్ సి లు, తెలంగాణాకి 299 టి యమ్ సి లకి వ్రాత పూర్వకంగా ఒప్పుకున్నారని కానీ మేము వచ్చాక నది పరివాహక ప్రాంతం,ఆయకట్టు, జనాభా ను పరిగణనలోకి తీసుకొని నీటి కేటాయింపులు చేయాలనీ పోరాడుతున్నామని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మడి హట్టి వద్ద 38000 కోట్లతో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ ని ప్రారంభిస్తే కమిషనలకి కక్కుర్తి పడి లక్ష కోట్ల రూపాయలతో కాళేశ్వరం పేరుతో నిర్మిస్తే మూడేళ్ళకే కూలిపోయిందని అదే తుమ్మడిహట్టి వద్ద ప్రాజెక్ట్ నిర్మిస్తే 62000 కోట్ల రూపాయలు మిగిలేవి అని వాటితో ఎస్ ఎల్ బి సి, డిండి, పాలమూరు రంగారెడ్డి, భీమా, నెత్తంపాడు, కోయిల సాగర్, దేవాదుల, సీత రామ సాగర్, గౌరేల్లి, లాంటి ప్రాజెక్టు లు పూర్తి అయి నేడు తెలంగాణ సస్యాశ్యామలం అయ్యేదన్ని కానీ ఇరిగేషన్ శాఖపై వారు చేసిన తప్పిదాల వల్ల నేడు మేము 16000 కోట్ల రూపాయలు వడ్డీ చెలిస్తున్నామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి 27,500 కోట్లు, సీతారామ ప్రాజెక్ట్ 10,000 కోట్లు ఖర్చు చేసిన ఒక ఎకరం కొత్త ఆయకట్టు లోకి తీసుకొని రాలేదని అన్నారు.మేము ప్రభుత్వం ఏర్పాటు చేసాక ముఖ్యమంత్రి, నేను నీటిపారుదల శాఖ లో జరిగిన తప్పిదాలను ఒక్కొకటి సరి చేసుకుంటూ కాళేశ్వరం నీరు ఇవ్వకున్నా తెలంగాణ లో ఖరీఫ్, రభీ సీజన్ లలో కలిపి 281 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పడించి దేశం లోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని అలాగే ముందస్తుగా రైతు లకి పెట్టుబడి కొరకు 9 రోజులలో 9000 కోట్లు రైతు భరోసా కింద వేయటం జరిగిందని తెలిపారు.జవహర్ జానపాడు లిప్ట్ ఇరిగేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికన వేగవంతంగా, నాణ్యత పాటిస్తూ పూర్తి చేయాలని మంత్రి కాంట్రాక్టర్ ని ఆదేశించారు. పనులు చాలా నెమ్మదిగా జరుగుతున్నాయని ఇప్పటికే మూడు సార్లు సందర్శించిన పనులలో పురోగతి లేదని కాంట్రాక్టర్‌పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు జానపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ను 302 కోట్ల రూపాయలతో నిర్మించటం జరుగుతుందని దీని ద్వారా అలింగాపురం,రాఘవపురం, బొత్తల పాలెం, కోమటికుంట,మీగడం పాడు తండా, చెరువు తండా, హనుమాయగూడెం, పాలకీడు, సజ్జా పురం, నాగిరెడ్డి గూడెం గ్రామాలలోని 10,000 ఎకరాలకి సాగునీరు అలాగే జానపాడు చెరువుకి నీరు అందించటం జరుగుతుందని తెలిపారు. డిజైన్ లో ఏమైనా మార్పులు ఉంటే సి డి ఓ(సర్క్యులర్ డిజైన్ ఆపరేషన్) సి ఈ ద్వారా చేసుకోవాలని కాంట్రాక్టర్ కి సూచించారు.లిప్ట్ ఇరిగేషన్ పనులు పైప్ లైన్ పనులు ఒకే సారి నిర్మించి త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులో కి తీసుకొనిరావాలని సూచించారు.తదుపరి 33.83 కోట్లతో నిర్మించే బెట్టే తండా లిప్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులు పరిశీలించారు.ఈ ప్రాజెక్ట్ ద్వారా బెట్టేతండా, సజ్జాపురం, పాడియా తండా ల గిరిజన రైతులకి చెందిన 2041 ఎకరాలు ఆయకట్టు సాగులోకి రావటం జరుగుతుందని తెలిపారు. అలాగే మూసి నదిలో నీరు ఉండేలా 10.50కోట్ల రూపాయలతో చెక్ డ్యామ్ నిర్మిస్తున్నామని తెలిపారు. పనులు వేగవంతంగా, నాణ్యత పాటిస్తూ పూర్తి చేసి సెప్టెంబర్ నాటికి నీరు అందించాలని కాంట్రాక్టర్ కి, అధికారులకి మంత్రి ఆదేశించారు.జానపాడు, బెట్టే తండా లిప్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ పూర్తి అయితే పాలకీడు మండలం సస్యశ్యామలం, సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎస్పి నరసింహ, సి డి ఓ సి ఈ ,ఆర్డీవో శ్రీని వాసులు, ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, ఎస్ ఈ శివ ధర్మ తేజ, డి ఈ నవికాంత్, హరి కిషోర్,ఏఈ సతీష్ కాంట్రాక్టర్ శ్రీనివాస్, హన్మంత్ రామ్, నాగరాజు,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఎకో క్లబ్‌లు

(మొదటి పేజీ తరువాయి..)

మంచిగా వర్షాలు కురవగానే అన్నిచోట్ల మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టనున్నారు. అటవీ శాతము పెరిగినప్పుడే వర్షపాతం కూడా పెరుగుతుంది. ఈ క్రమంలోనే వర్షపాతాన్ని పెంచేందుకు మొక్కలు నాటి చెట్లను పెంచే చర్యలను చేపట్టారు. పచ్చదనాన్ని పెంచుతూ పర్యావరణాన్ని పరిరక్షించటం లక్ష్యంగా మొక్కల ప్రాధాన్యతతో పాటు వివిధ అంశాలపై విద్యార్థి స్థాయి నుంచి అవగాహన కల్పించేందుకు కేంద్ర విద్యా శాఖ చర్యలు చేపట్టింది. అందులో భాగంగా నే ప్రతి పాఠశాలలో ఎకో క్లబ్ లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. పర్యావరణ సంబంధిత కార్యకలాపాల నిర్వహణలో విద్యార్థులను భాగస్వామ్యం చేసేందుకు ప్రభుత్వము ఎకో క్లబ్ లను ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నారు. ఎకో క్లబ్ పర్ మిషన్ లైఫ్ గా పిలవనున్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలల్లో కూడా కొత్త క్లబ్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. జూలై 29 నాటికి ఈ క్లబ్స్ ఏర్పాటు చేసేలా అధికారులు కార్యాచరణ రూపొందించారు. గత విద్యా సంవత్సరం ఏర్పాటు చేసిన ఎకోక్లబ్స్ ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. ఈ విద్యా సంవత్సరం మాత్రం సమర్థవంతంగా క్లబ్స్ నిర్వహించేలా పక్కా ప్రణాళికతో విద్యాశాఖ అధికారులు ముందుకు సాగుతున్నారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు. కేటాయించిన అంశాల వారీగా విద్యా సంవత్సరం అంతా కార్యక్రమాలు నిర్వహించి అందుకు సంబంధించిన ఫోటోలు వీడియోలను ప్రత్యేక పోర్టల్ లో అప్లోడ్ చేయాలి. ఏడు అంశాలపై ప్రచారం చేయాల్సి ఉంటుంది. ఇంధన పొదుపు, నీటి పొదుపు, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడొద్దు, సుస్థిర ఆహార వ్యవస్థ, వృధాను అరికట్టటం, ఆరోగ్యకరమైన జీవనం, విధానాన్ని అలవర్చుకోవడం, వ్యర్థాల రీసైక్లింగ్ కార్యక్రమాలను ప్రచారం చేయాల్సి ఉంటుంది. ఈ అంశాలను ప్రచారం చేయాలని కేంద్ర విద్యా శాఖ నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయా జిల్లాల పరిధిలోని విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేయడంతో ఏకో క్లబ్ ల ఏర్పాటు ప్రారంభమైంది. ఈనెల 16న ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా క్లబ్స్ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైంది. జూలై 29 లోపు పూర్తి చేయాల్సి ఉంటుంది. సూర్యాపేట జిల్లాలో 950 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. 9 మోడల్ స్కూల్స్, 19 కేజీబీవీలు, 4 మినీ గురుకులాలు, 8 రెసిడెన్షియల్ స్కూల్స్ 398 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. అన్నింటిలో ఎకో క్లబ్బులు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. క్లబ్ లను ఎలా ఏర్పాటు చేయాలో కూడా కేంద్ర విద్యా శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రతి తరగతి నుంచి చురుగ్గా ఉన్న నలుగురు, ఐదుగురు విద్యార్థులను ఎంపిక చేసి టీచర్లను పాఠశాల కమిటీ చైర్మన్ ను ఎకో క్లబ్ లలో భాగస్వామ్యం చేయాలి. పాఠశాలల యాజమాన్య కమిటీలు, ఉపాధ్యాయులు వీటిల్లో సభ్యులుగా ఉంటారు. ఈ క్లబ్ లను ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షిస్తారు. ఎప్పటి కప్పుడు వారు మానిటరింగ్ చేస్తూ ఏడు అంశాలకు సంబంధించి ప్రచారం సక్రమంగా నిర్వహిస్తున్నారా తెలుసుకోవాలి. పలు సూచనలు సలహాలు ఇవ్వాల్సి ఉంటుంది. కేంద్ర విద్యా శాఖ పేర్కొన్న ఏడు అంశాలకు సంబంధించిన కార్యక్రమాల ఫోటోలు వీడియోలు తీసి ప్రత్యేక వెబ్సైట్లో నమోదు చేయాలి. నల్లగొండ జిల్లాలో 1126 ప్రాథమిక 128 ప్రాథమికోన్నత 229 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 488 ప్రాథమిక, 70 ప్రాథమికోన్నత 171 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో జులై 29 లోపు క్లబ్ లను ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర విద్యా శాఖ పేర్కొన్న ఏడు అంశాలు ఎంతో ప్రాధాన్యతతో కూడుకున్నవి. ఇంధనాన్ని పొదుపు చేసే అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలి. ఇంధనం ఆదాతో కలిగే ప్రయోజనాలను వివరించాలి. అదేవిధంగా నీటి పొదుపు చాలా అవసరం. కొందరు నీటిని వృధా చేస్తుంటారు. జరిగే నష్టాన్ని తెలియజేయాలి. ప్లాస్టిక్ వాడకంతో కలిగే నష్టాలు వివరించాలి. ప్లాస్టిక్ వాడొద్దని సూచిస్తున్నప్పటికీ యధా ప్రకారము వాడుతున్నారు. కలిగే నష్టాలు తెలియజేయాల్సిన అవసరం ఎకోక్లబ్ లపై ఉంటుంది. మానవుల జీవనంలో ఆహారము అనుదినము అవసరం. ఆహార కొరత ఉండకూడదు. సుస్థిర ఆహార వ్యవస్థతో కలిగే లాభాలు తెలియజేయాలి. ప్రతి అంశంలో వృధాను అరికట్టేలా చర్యలు తీసుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనము ప్రతి వ్యక్తి కి ఉండాలి. ఆరోగ్యమే మహాభాగ్యమని అన్నారు. ఆరోగ్యకరమైన జీవనం ప్రతి వ్యక్తిని ఎక్కువ కాలం జీవించేలా చేస్తుంది. వ్యర్థాల రీసైక్లింగ్ ప్రాధాన్యతను కూడా తెలియజేయాల్సి ఉంటుంది. ఈ ఏడు అంశాల ప్రాధాన్యత అందరికీ తెలిసేలా ఎకో క్లబ్ లు ప్రచారం చేయాల్సి ఉంది.

## రెడ్ల కుంట లిఫ్ట్‌ను త్వరగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని రెడ్ల కుంట గ్రామంలో నిర్మితమవుతున్న ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ లతో కలిసి పరిశీలించి అధికారుల నుండి వివరాలను సేకరించారు ఈ సందర్భంగా ఆయన అక్టోబర్ నాటికి ప్రాజెక్టు పనులను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అవసరమైన పక్షంలో ఎక్కువ మిషనరీలను, మానవ వనరులను వినియోగించుకొని ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలన్నారు.

మంత్రి వెంట ఇరిగేషన్ సీఈ రమేష్ బాబు, డి ఈ ధర్మతేజ, సత్యనారాయణ ఆర్ అండ్ బి ఎస్ సి సీతారామయ్య, డి రమేష్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## క్వారీ వార్త కథనాలపై స్పందించిన లోకాయుక్త

(మొదటి పేజీ తరువాయి..)

ప్రత్యేక వరుస కథనాలకు లోకాయుక్త స్పందించింది. నిబంధనలను తుంగలో తొక్కుతూ అడ్డగోళుగా క్వారీలను తొవ్వుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యాదాద్రి భువనగిరి జిల్లాలోని మైనింగ్ మాఫీయా అక్రమాల బాగోతాలను ఎండగడుతూ వెలుగులోకి తెచ్చిన వార్త జాతీయ తెలుగు దినపత్రిక వరుస కథనాలపై లోకాయుక్త ప్రత్యేక దృష్టి సారించింది. ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలంటూ బొమ్మలరామారం మండలం రంగాపురం గ్రామానికి చెందిన ప్రజా పోరాట సమితి అద్యక్షులు మైలారం జంగయ్య అటు లోకాయుక్తకు, ఇటు మానవ హక్కుల కమీషన్‌కు వేర్వేరుగా ఫిర్యాదులు చేశారు. ఇదిలా ఉండగా, అటు పర్యావరణానికి, ఇటు మనుషుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే విధంగా నిర్వహిస్తున్న కొన్ని క్వారీల అడ్డగోళి దందాలపై కళ్లెం వేసేందుకు లోకాయుక్త బృందం కదిలింది. లోకాయుక్త జస్టిస్ ఆదేశాల మేరకు ఎస్‌పి వెంకట్రావు, డిఎస్‌పి విద్యాధర్ రావుల సారధ్యంలో ప్రత్యేక అధికారుల బృందం బొమ్మలరామారం మండలం రామలింగంపల్లి, పెద్దపర్వతాపురం, బొమ్మలరామారం గ్రామాల్లో కొనసాగుతున్న క్వారీలను క్షుణ్ణంగా పరిశీలించారు. తనికీలకు వచ్చే లోకాయుక్త బృందం సంబంధిత క్వారీ యజమానులకు నోటీసులు జారీ చేస్తే ఏ ఒక్కరు కూడా లోకాయుక్త బృందం ముందు హాజరు కాకపోవడం తీరు పట్ల అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ బృందం ఆకస్మిక తనిఖీలకు రావడంతో క్వారీ యజమానులు ఉలిక్కి పడ్డారు. ఇంతకాలం మైనింగ్ అధికారులను, ప్రజా ప్రతినిధులను మచ్చిగ చేసుకుని తమ దందాలను యధేచ్చగా కొనసాగించిన కొంత మంది క్వారీ యజమానులు ఎక్కడా ఈ ఆకస్మిక తనిఖీల్లో తమ అక్రమాలు వెలుగులోకి వస్తాయోనని ఉక్కిరి బిక్కిరికి గురౌతున్నారు. పారదర్శకంగా లోకాయుక్త బృందం తనిఖీలు నిర్వహించి నివేధికలను సమర్పిస్తే పెద్ద ఎత్తున నష్టం జరిగే అకాశాలు ఉన్నాయని, ఇప్పటికే అంచనా వేసిన సదరు అక్రమార్కులు రాజీ కుదుర్చుకునే ప్రయత్నాలను అప్పుడే మొదలు పెట్టినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. నిబంధనలను గాలికి వదిలి అనుమతులు పొందేది ఒక్క దగ్గర, క్వారీలు నిర్వహించేది మరోచోట అంటూ స్థానికులు కొంత మంది బృందం సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. మెటల్ బ్లాస్టింగ్ ద్వారా క్వారీల బ్లాస్టింగ్‌లను ఆరు మీటర్ల లోతు వరకే తొవ్వాల్సి ఉండగా, వందల పీట్ల లోతు బ్లాస్టింగ్ జరుగడం చూసి లోకాయుక్త బృందం సైతం ఒక్కింత ఆశ్చర్యం వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలోని క్రషర్ల నిర్వాహణ తీరుపై స్పష్టమైన నివేధికలను అందించడంలో ఎటువంటి జాప్యం జరిగినా బాధ్యులైన శాఖా అధికారులపై చర్యలు తీసుకోక తప్పదని వారు హెచ్చరించారు. ఈ క్రషర్లల్లో వెలువడిన కాలుష్యం మూలంగా తాము తీవ్ర అనారోగ్యంకు గురి కావడమే కాకుండా మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయంటూ సమీప గ్రామాల ప్రజలు లోకాయుక్త బృందానికి తమ ఆవేధనను వెలుబుచ్చారు. లోకాయుక్త బృందం సభ్యులతో పాటు భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, పోలుష్యన్ కంట్రోల్‌బోర్డు ఈఈ వెంకన్న, హైద్రాబాద్ మైనింగ్ రక్షణ డిప్యూటీ డైరెక్టర్ సనత్‌కుమార్, జిల్లా మైనింగ్ ఏడి రాఘవరెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ రవికుమార్, స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్‌రావు, ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, ఎస్‌ఐ బుగ్గ శ్రీశైలంతో పాటు స్థానిక అధికారులు పాల్గొన్నారు. కాగా లోకాయుక్త బృందాల తనిఖీతోనైనా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ఆలేరు, భూదాన్‌పోచంపల్లి, తుర్కపల్లి, చౌటుప్పల్, రామన్నపేట తదితర మండలాల్లో నిర్వహిస్తున్న అక్రమ క్వారీల నిర్వాహణ బాగోతాలపై సంబంధిత అధికారులు ఏ మేరకు స్పందించి ప్రభుత్వానికి రాయాల్టిని ఎగ్గోట్టే అక్రమార్కులపై ఏ మేరకు కొరడా జలిపిస్తారో వేచి చూడాల్సిందే.

## చెరువులు ,కుంటలలో ఆక్రమణలకు పాల్పడితే కేసులు నమోదు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఆమె ఉదయాదిత్య భవన్లో ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు, తహసిల్దార్లతో జిల్లా వ్యాప్తంగా చెరువులు, కుంటల ఆక్రమణలపై సమీక్ష నిర్వహించారు. గతంలో జరిగిన ఆక్రమణలను తక్షణమే అరికట్టాలని, కొత్తగా ఎలాంటి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇకపై జిల్లా వ్యాప్తంగా అన్ని లేఔట్లు, పర్మిషన్లను నీటిపారుదల శాఖ పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాతే ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కడైనా చెరువులను ఆక్రమిస్తే వెంటనే పోలీస్ కేసు నమోదు చేయాలని చెప్పారు. ఇకపై జిల్లాలో ఎలాంటి ఆక్రమణలు జరగరాదని, నిర్మాణాలు అసలే జరగ రాదని చెప్పారు. ఇకపై నిర్మాణాల అనుమతి విషయంలో తహసిల్దారులు ,ఆర్టీ వోలు తప్పనిసరిగా ఇరిగేషన్ శాఖ నుండి "నో అబ్జెక్షన్ "సర్టిఫికెట్ ను తప్పనిసరిగా తీసుకునే విధంగా చూడాలన్నారు. లేఔట్ పర్మిషన్లు, ఇంటి నెంబర్ల విషయమై కచ్చితంగావ్యవహరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌ను ఆదేశించారు. మిర్యాలగూడ డివిజన్లో ఇరిగేషన్ చెరువులకు సంబంధించి సర్వేను త్వరితగతిని పూర్తి చేసి,జియా కోఆర్డినేటర్స్ తయారుచేసి ఒక మోడల్ డివిజన్‌గా తయారు చేయాలని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ను ఆదేశించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి పర్వతీశ్వర రావు,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి సుజాత, తహసిల్దారులు హాజరయ్యారు.

# అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పని చేయాలి

పెద్దవూర, జూన్ 27 ప్రభాతవార్త

మండలంలోని పోతునూరు గ్రామంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు అధ్యక్షతన పెద్దవూరమండల అధ్యక్షులు మద్దూరి శ్రీను ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహ భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య , రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు శాలువతో సత్కరించి పూలతో ఘనంగా స్వాగతం పలికి ర్యాలీగా వచ్చిసి అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన కొరకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆ మహనీయుని ఆశయ సాధనల కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జంగాల లక్ష్మమ్మ, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శులు జంగాల బిక్షం, గండమల్ల జానయ్య, సామ వెంకట్ రాములు, మాలమహానాడు రాష్ట్ర నాయకులు శాలెం రాజు,మాల మహానాడు రాష్ట్ర మహిళా కార్యదర్శి పాలపాటి సుమలత, సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు సప్పిడి సావిత్రి, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బొప్పని బాలమ్మ, హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షురాలు నాగేంద్ర, హుజూర్నగర్ పట్టణ అధ్యక్షురాలు నామవరపు సువాసిని, హుజూర్నగర్ మండల అధ్యక్షురాలు పాశం కోటమ్మ, హుజూర్నగర్ పట్టణ కార్యదర్శి



పాశం గురమ్మ, నాగార్జునసాగర్ నియోజకవర్గ నాయకులు రువ్వ వెంకటేశ్వర్లు, నియోజకవర్గ కోఆర్డినేటర్ అనంత రాములు, నిడమనూరు మండల కన్వీనర్ మందారి రామాంజనేయులు, పెద్దవూర మండల ఉపాధ్యక్షులు మద్దూరి సతీష్, మహిళా అధ్యక్షురాలు శారద, అంబేద్కర్ లిస్టులు జంగాల వెంకట రాములు, హాలియా మండల ఉపాధ్యక్షులు కులుకులపల్లి సాంబయ్య, మహానాడు నాయకులు జంగాల వీరేందర్, బూరుగు అంజయ్య, బూరుగు వెంకన్న, మాల మహానాడు నాయకులు డాక్టర్ జితేందర్ గారు తుమ్మ సంజీవ, తిరుమల విజయ్ , మద్దూరి మురళి మద్దూరి ఈదయ, మద్దూరి బిక్షం బందారి బిక్షం, మద్దూరి స్వప్న తదితరులు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

### పేకాట రాయుళ్ల అరెస్ట్

హాలియా, ప్రభాతవార్త, జూన్ 27:

అనుముల మండలం పాలెం గ్రామం శివారులో డంపింగ్ యార్డ్ వద్ద అందర్ , బహార్ పేకాట ఆడుతున్న వ్యక్తులను శుక్రవారం అరెస్టు చేసినట్లు హాలియా ఎస్సై సాయి ప్రశాంత్ తెలిపారు. పేకాట ఆడుతున్నారన్న సమాచారం తెలుసుకొని దాడి చేసి ఏడు మందిని పట్టుకొని వారి నుంచి 1950 రూపాయల నగదు, 52 పేకాలు, 7 మొబైల్ ఫోన్లు, ఐదు బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముగ్గురు వ్యక్తులు పరారైనట్లు పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారిలో కల్వాని రామకృష్ణ మోసంగి కృష్ణయ్య కట్నం శేఖర్, కట్నం నాగేందర్ బూరుగు అశోక్ కుమార్ గుమ్మడవెల్లి సైదులు బొద్దుపల్లి సత్యనారాయణలు, పరారైన వారిలో రొయ్య మహేంద్ర కట్నం వెంకటయ్య కట్నం రాజులు ఉన్నారని, వారిపై తెలంగాణ గేమింగ్ చట్టం 1974 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

### కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి

జూన్ 27 ప్రభాతవార్త తిప్పర్తి



తిప్పర్తి మండలం లోని రామలింగాలగూడెం గ్రామంలో వనపర్తి అంజయ్య అనే వ్యక్తి మధ్యాహ్నం సుమారు ఒంటిగంట సమయంలో తన ఇంట్లో ఉన్న హౌస్ లో నీళ్లు పోర్లిపోతుంటే దానిలోకి దిగి పైపు తగిలిస్తుండగా అప్పటికే హౌస్ లో ఉన్న మోటారుకు వైరుకు కరెంటు సప్లై అయి కరెంట్ షాక్ కొట్టి స్పృహ తప్పి పడిపోగా కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ లో నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో 1 గంటల 38 నిమిషాలకు చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు మృతుడికి కుమారుడు .కూతురు ఉన్నట్లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శంకర్ తెలిపారు

# ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి నీ విమర్శించే అర్హత నోముల భగత్ కు లేదు

హాలియా, ప్రభాతవార్త, జూన్ 27:



సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ని వీది రౌడిలా ప్రవర్తిస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అనడం అవగాహన రాహిత్యమని హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ కాకునూరి నారాయణగౌడ్ అన్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా హాలియా మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ భగత్ మోరల్ వాల్యూస్ని కాదనుకొని మాట్లాడుతున్నారా లేకపోతే విషయ పరిజ్ఞానం లేక మాట్లాడుతున్నారా అని ప్రశ్నించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో మాజీ సీఎల్పీ కుందూరు జానారెడ్డి శిక్షణలో పొందినటువంటి సైనికులాంటి కార్యకర్తలు నియోజకవర్గంలో ఉన్నారని అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమన్వయంతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. జానారెడ్డి, జైవీర్‌రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని వారు స్పష్టంచేశారు. నోముల భగత్ ఇందిరమ్మ ఇండ్ల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని, గత10 సంవత్సరాల్లో డబల్ బెడ్రూం అని చెప్పి ఒక్క ఇల్లు కూడా కట్టలేదని, నియోజకవర్గానికి 3500 ఇల్లు తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి కి దక్కుతుందన్నారు. సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ కాల్సిసాని చంద్రశేఖర్, జిల్లా నాయకులు ఎడవల్లి నరేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గౌని రాజ రమేష్ యాదవ్, మజాహర్, పాండు నాయక్, కోట నాగిరెడ్డి, నకిరేకంటి సైదులు, కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ గురుకుల డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్ గడువు పొడిగింపు

నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూన్ 27


మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల డిగ్రీ కళాశాల (పురుషులు), నాగార్జునసాగర్ , నల్గొండ జిల్లా డిగ్రీ కోర్సు లలో మొదటి సంవత్సరం ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్స్ ప్రక్రియ ఈనెల 30 వరకు పొడిగించారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డ్రి.మాధవి లత తెలిపారు. మా కళాశాల యందు నాణ్యతతో కూడిన విద్య,ఉచిత వసతి, నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలతోపాటు, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యా బోధన , పోటీ పరీక్షలకు ప్రత్యేక బోధన మరియు ఆటలలో ఆసక్తి కల విద్యార్థులకు ఫిజికల్ డైరెక్టర్ చే ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును. కళాశాల యందు లభించే కోర్సులు వివరాలు. , బి ఎ. బీకాం సి ఎ. బి జెడ్ సి . బి జెడ్ జి. ఎంపీసీ , ఎంపీజీ , ఆసక్తి కల విద్యార్థులు వెంటనే వారి పదవ తరగతి మెమో ఇంటర్ మెమో,. టీసి , క్యాస్ట్ , ఇన్కమ్ సర్టిఫికెట్ , స్టడీ క్యాండిడేట్స్ ఒరిజినల్ , మూడు ఎక్సరే కాపీస్ , తో నేరుగా కళాశాలను సంప్ర దించగలరు. విద్యార్థులు పొందిన మార్కులు, సీట్ల లభ్యతను బట్టి సీట్లు కేటాయించడం జరుగుతుంది. ఇతర వివరములకు 9640811664, 9642046006,9492540363,817665589 నంబర్స్ ని సంప్రదించగలరు.

# ఎన్ ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట స్వామిపై అసత్య ప్రచారం చేస్తే సహించేది లేదు..

**నల్లగొండ టౌన్, ప్రభాత వార్త, జూన్ 27 :** ఎన్ ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామిపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తే సహించేది లేదని ఆ సంఘం జిల్లా నాయకులు అల్లి అంజన్ కుమార్ యాదవ్ తెలిపారు. ఇటీవల నల్గొండ జిల్లా కేంద్రంలోనిమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో, ఎన్ ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట స్వామి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించి రాబోయే కొత్త కమిటీల ఏర్పాటుపై పార్టీ కార్యకర్తలతో విపులంగా చర్చలు జరిపారన్నారు.ఈ కార్యక్రమం నాటికి, కొంత మంది వేరే వర్గాలకు చెందిన నాయకులు, అనవసరమైన మరియు అవాస్తవమైన ప్రచారాన్ని చేస్తున్నారని ఆరోపించారు. ఈ తప్పుడు ప్రచారం వల్ల పార్టీకి అప్రతిష్ఠ కలిగించడమే కాకుండా, కార్యకర్తల మధ్య అపోహలు, గందరగోళం ఏర్పడుతుందని తెలిపారు. ఇలాంటి ప్రచారం వలన కాంగ్రెస్ పార్టీకి, ఎన్ ఎస్ యూఐకి నష్టం కలుగుతుందని సూచించారు.ఈ దుష్ప్రచారాన్ని రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించడం జరిగిందని అన్నారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసే వారిపై రాష్ట్ర కమిటీ తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇలాంటి ప్రచారాల వలన ఎన్ ఎస్ యూఐ లక్ష్యాలు దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విధమైన అనవసర ప్రచారాలు, కాంగ్రెస్ పార్టీ, ఎన్ ఎస్ యూఐ భావితరాల లక్ష్యాలను మరింత బలహీనపరచే ప్రమాదం ఉందని అన్నారు. ఎన్ ఎస్ యూఐ కి సంబంధం లేని వ్యక్తులు మాత్రమే ఇలాంటి చర్యలకు పాల్పడతారని విమర్శించారు. ఇప్పటికైనా ఇలాంటి ప్రచారాన్ని మానుకోవాలని సూచించారు

# రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులుగా పసుపులేటి సైదయ్య నాయుడు

నిడమనూరు ప్రభాతవార్త జూన్ 27



నిడమనూరు మండలం సూరేపల్లి గ్రామానికి చెందిన పసుపులేటి సైదయ్య నాయుడుకు మున్నూరు కాపు సంఘం నూతన ఉపాధ్యక్షు లుగా నియామక పత్రాన్ని అందజేశారు ఈ నియామక పత్రాన్ని రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండా దేవయ్య, ప్రధాన కార్యదర్శ జి వెంకటేశ్వర్ రావు గాలువతో సత్కరించి నియామక పత్రాన్ని అందజేశారు. మండల మున్నూరు కాపు సంఘం సభ్యులు కొండల్, కోఆర్డినేటర్ బత్తుల సూరయ్య,మెరుగు మధు, సంకూరి, రాంబాబు నాయుడు జల్లపల్లి , బాలకోటి, కావేటి రాము, మోర శంకర్, భాస్కర్ నారాయణ, తిరుపతిరావు, కొండారు చంద్రశేఖర్ ఇట్టే , సూరయ్య అభినందనలు తెలిపారు. .

# ఉపాధిహామీ సామాజిక తనిఖీలపై గ్రామసభలు

పెద్దవూర జూన్ 27 ప్రభాతవార్త

మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 142023 నుండి 3132024 మధ్యకాలంలో చేపట్టిన అన్ని రకముల పనులు ఉపాధి హామీ పథకం అనుబంధం శాఖల ద్వారా గ్రామాలలో చేపట్టిన వివిధ పనులపై మండలం లోని నాయిన వానికుంటతండా గ్రామ పంచాయతీ లోశుక్రవారం పంచాయతీ కార్యదర్శి మోహన్ నాయక్.ఆధ్వర్యంలో డీఆర్పీ గండమల్ల సైదులు సామాజిక తనిఖీలు పూర్తి చేసి గ్రామసభ నిర్వహించారు.ఈ సామాజిక తనిఖీలలో కొలతలలో వ్యత్యాసాలు, మొక్కల పెంపకంలో భాగంగా వేసిన మొక్కలు సర్వే లెవల్ తక్కువగా ఉండటం, మస్టర్లు నందు కొట్టివేతలు దిద్ది బాట్లు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని డీఆర్పీ సైదులు తెలిపారు. ఈ గ్రామసభలు అనంతరం త్వరలో మండల కేంద్రమైన పెద్దవూర ఎంపీడీఓ కార్యాలయం నందు ప్రజా వేదిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రమావత్ రాంబాబు,గ్రామస్తులు రమావత్ వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పులి మాల కృష్ణారావుకు దళిత రత్న అవార్డు అందజేత

**పెద్దవూర జూన్ 27 ప్రభాతవార్త**



హైదరాబాదు రవీంద్రభారతిలో సాంస్కృతిక కార్యక్రమాల చైర్మన్ ఇటుక రాజు చేతుల మీదు గా శుక్రవారం దళిత రత్న అవార్డును పెద్దవూర మండల జాతీయ నాయకులు, విగ్రహాల కమిటీ అధ్యక్షులు, మాజీ ఎంపిటిసి పులిమల కృష్ణారావు కు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పులిమాల కృష్ణారావు దళిత అవార్డు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. దళిత రత్న అవార్డు రావడం పట్ల పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొంగరాల వెంకటేశ్వర్లు, కళాకారుడు కుక్కమూడి ముత్యాలు మాదిగ, జేసీపీ యూత్ అధ్యక్షులు కలకొండ పరమేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బనిగే విద్యాసాగర్, ఎం ఇ ఎఫ్ రాష్ట్ర నాయకులు బోనిగా మోహన్ రావు తదితరులు ఉన్నారు.

# ఇన్స్పైర్ అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ

*నడిగూడెం, జూన్ 27, ప్రభాతవార్త:* 202526 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, గురుకుల పాఠశాలల్లో చదువుతున్న ఆరు నుంచి పదవ తరగతి విద్యార్థులకు ఇన్స్పైర్ మనక్ అవార్డులకు గాను ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. సెప్టెంబర్ 15 వరకు దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. పాఠశాల స్థాయిలో విద్యార్థులను ప్రయోగాల వైపు దృష్టి పెట్టేలా మంచి శాస్త్రవేత్తలుగా తయారు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం ఇన్స్పైర్ మనక్ అవార్డులను ఇచ్చేందుకు నిర్ణయించింది. ఈనెల 15న దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. సెప్టెంబర్ 15వ తేదీ వరకు స్వీకరిస్తారు. పది నుంచి 17 సంవత్సరాలు వయసు కలిగి ఆరు నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులు. వెబ్సైట్లో న్యూ రిజిస్ట్రేషన్ ఆప్షన్ ఎంచుకొని పాఠశాలకు సంబంధించిన వివరాలు నమోదు చేసుకోవాలి. దరఖాస్తులు జిల్లా అధికారికి వెళ్తాయి. ఎంపికైన ప్రాజెక్టు ప్రయోగ నిమిత్తం విద్యార్థి బ్యాంకు ఖాతాకు పదివేల రూపాయలు జమ చేస్తారు. రాష్ట్రస్థాయి ప్రాజెక్టుకు ఎంపికైతే 20వేల నుంచి 30 వేల రూపాయలు అందజేస్తారు. ఆన్లైన్లో ఉచితంగా దరఖాస్తులు చేసుకోవచ్చు. ప్రాజెక్టులను డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కేంద్ర మంత్రిత్వ శాఖ ప్రతినిధులు పరిశీలిస్తారు. ఎంపికైన ప్రాజెక్టు ప్రయోగ నిమిత్తం ఎంపిక చేసిన విద్యార్థి వ్యక్తిగత అకౌంట్లో పదివేల రూపాయలు జమ చేస్తారు. రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైతే 25వేల రూపాయలు, జాతీయస్థాయి కి ఎంపికైతే 40 వేల నుంచి 60 వేల రూపాయలు నగదు అందజేస్తారు. రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు ఇస్తారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఐఐటి నీట్ ప్రవేశాలలో రిజర్వేషన్ కల్పిస్తారు. ప్రతి పాఠశాల నుండి 5 ప్రాజెక్టులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు తెలిపారు.

# నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగు మందులు అమ్మాలి

**జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి**

*మునగాల జూన్ 27 ప్రభాతవార్త*



రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగుమందులు అమ్మాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారంమునగాల మండలంలో ని పలు విత్తనాల ఎరువుల పురుగు మందుల దుకాణాలను ఆయన పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సహకార సంఘాలలో,ప్రైవేటు దుకాణాల లో సమృద్ధిగా విత్తనాలు ఎరువులు ఉన్నాయని తెలిపారు. రైతులు లైసెన్స్ కలిగిన దుకాణాల నుంచి మాత్రమే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేయాలని కోరారు పంట పూర్తయ్యే వరకు బిల్లులను, బస్తాలను దాచి పెట్టుకోవాలని సూచించారు. పంటకు సంబంధించి ఎలాంటి ఇబ్బంది ఉన్నా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని రైతులకు తెలియజేశారు. రైతులకు అమ్మినటువంటి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు స్టాక్ రిజిస్టర్ ల లో, బిల్ బుక్ లను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.రాజు డీలర్లు ప్రసాదరావు,రామిరెడ్డి, రాజేష్ సొసైటీ సిబ్బంది శ్రీనివాస్, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుగా వెంకటరత్నం సేవలు ప్రశంసనీయం..



*కోదాడ, జూన్ 27, ప్రభాతవార్త:*
జర్నలిస్టుగా బంక వెంకటరత్నం సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో వెంకటరత్నం జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. ఆరు పదుల వయసు దాటినా అవిశ్రాంతంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే బాధ్యతమైన జర్నలిస్టు వృత్తిలో ఉంటూ వెంకటరత్నం సేవలు అందిస్తున్నారని కొనియాడారు. వెంకటరత్నం ని ఆదర్శంగా తీసుకొని జర్నలిస్టులు వృత్తికి వన్నె తేవాలన్నారు. వెంకటరత్నం నిండు నూరేళ్ళ జర్నలిస్టుగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు కారింగుల అంజన్న గౌడ్, సోంపంగు గణేష్, పిడమర్తి గాంధీ, మాతంగి సురేష్, కాసర్లసత్యరాజు, వేపూరి సుధీర్, కుదుముల సైదులు, సంపత్, వాసు, ఆళ్లూరి చరణ్, శివ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన ఎంపీడీవో



*మునగాల జూన్ 27 ప్రభాతవార్త*
ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజన అందించాలన్నారు. మధ్యాహ్న భోజనం పై ఉపాధ్యాయులు కూడా పర్యవేక్షణ ఉండాలన్నారు. శుభ్రత రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అక్షయ వైద్య సిబ్బంది ఆశలు పాల్గొన్నారు.

## నాయకుల సంతాపం

*నడిగూడెం, జూన్ 27, ప్రభాతవార్త:*
మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన గీత కార్మిక సంఘం నాయకులు కుక్కడపు పున్నయ్య గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై శుక్రవారం మృతి చెందారు . ఆయన మృతి పట్ల కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరు వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రానబోతు రామిరెడ్డి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కల్లుగీత కార్మిక సంఘ ఉద్యమాల్లో ఆయన చురుకైన పాత్ర పోషించారని ఆయన మృతి తీరనిలోటు అన్నారు.

## 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



*మునగాల జూన్ 27 ప్రభాతవార్త*
మండలపరిధిలోని నేలమర్రి గ్రామంలో ఎమ్మార్పీఎస్ !! ఎం.ఎస్.పి. అనుబంధ సంఘాల సూర్యాపేట జిల్లాఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, నేలమర్రి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామశాఖతో సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, జులై 7న జరిగే 31 వ ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్స వ వేడుకలని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున మాదిగ వాడలలో పండుగ వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు, ఈకార్యక్రమంలో ఎం.ఎస్.పి.జిల్లా ప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మెలుగూరి శ్రీకాంత్, బచ్చలకూరి రామ్ చరణ్, రావంగు రమేష్,ఎమ్మార్పీఎస్ మండలనాయకులు బచ్చలకూరి సికిందర్, బచ్చలకూరి వెంకన్న, బచ్చలకూరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.




## అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు



*నడిగూడెం, జూన్ 27, ప్రభాతవార్త:*
భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మాదిరిగానే గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ రోజులను గుర్తు చేస్తుంది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులకు నిరసనగా స్థానిక పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ గత ప్రభుత్వానికి పట్టిన గతి ఈ ప్రభుత్వానికి పట్టక తప్పదు అని చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను అమలు చేయాలి అని అన్నారు. ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు కల్పించిన పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా జరిగి తీరుతుంది అని అన్నారు.అక్రమ అరెస్టులు కాదు చేతనైతే సిబ్బంది సమస్యలను పరిష్కరించండి అని సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. అరెస్టు చేసిన వారిలో గ్రామపంచాయతీ వర్కర్స్ మండల అధ్యక్షుడు సీమల నాగరాజు, ఉపేంద్రమ్మ, వెంకటమ్మ, సుభాని, వెంకటేశ్వర్లు,రామకృష్ణ, ఎంకన్న, భువనేష్ తదితరులు ఉన్నారు.

## నిధులు విడుదల

*నడిగూడెం, జూన్ 27, ప్రభాతవార్త:*
జిల్లాలో భవిత కేంద్రాల మరమ్మతులకు సదుపాయాలు కల్పించేందుకుగాను సమగ్ర శిక్ష ప్రాజెక్టు నుండి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో 23 భవిత కేంద్రాలు ఉన్నాయి. రూ.53,97,479 రూపాయలు మంజూరు చేశారు. కేంద్రాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవసరమైన శిక్షణ ఇస్తున్నారు. ఫిజియోథెరపిస్టులు, స్పీచ్ థెరపిస్టులు సేవలు అందిస్తున్నారు. కేంద్రాలలో మరమతుల నిర్వహణకు మరుమ్మత్తుల నిర్వహణకు, నూతన గదుల నిర్మాణము ఇతర సదుపాయాలు కల్పించేందుకు గా ను నిధులు కేటాయించారు. అంతేకాకుండా మరుగుదొడ్లు కూడా నిర్మించుకోవచ్చు. విద్యార్థులు ఆకర్షించేలా కేంద్రాలలో పెయింటింగ్ కూడా వేయవచ్చు. మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకోవాలి.

## ఇందిరమ్మ గృహాలకు ఉచితంగా ఇసుక

*నడిగూడెం, జూన్ 27, ప్రభాతవార్త:*
ఇందిరమ్మ గృహాల నిర్మాణము నత్త నడకన సాగుతుంది. ప్రభుత్వము ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసింది. గృహాల నిర్మాణము వేగవంతం చేసేందుకు గాను ప్రభుత్వము లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా అందజేసేందుకు నిర్ణయించింది. జిల్లాకు 4322 గృహాలు మంజూరు అయ్యాయి. తొలి విడతలో 1210 గృహాల నిర్మాణ పనులు ప్రారంభించారు. ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి 6 నుంచి పది ట్రాక్టర్ల ఇసుక అవసరమని గృహ నిర్మాణ శాఖ అధికారులు అంచనా వేశారు. పంచాయతీ కార్యదర్శులు గృహాల నిర్మాణాన్ని పరిశీలించిన తర్వాతే ధ్రువీకరిస్తారు. ఆ తర్వాత ఇసుక తెచ్చుకునేందుకు అనుమతిస్తారు. పంచాయతీ కార్యదర్శులు ఇచ్చిన ధ్రువీకరణ పత్రాలతో తాసిల్దార్ కార్యాలయానికి వెళ్తే అనుమతి కూపన్ల అందజేస్తారు. ఈ కూపన్ల ప్రకారం లబ్ధిదారులు ఇసుకను ఆయా ప్రాంతాల నుంచి ఉచితంగా తెచ్చుకోవచ్చు. ఉచితంగా ఇసుక ఇవ్వడంతో ఒక్కొక్క లబ్ధిదారుడికి సుమారు 30 వేల రూపాయలు ఆదా అవుతుంది. ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు తమకు సమీపంలోని వాగులు, వంకలు చెరువులు చెక్ డ్యాములు నుండి ఇసుక తెచ్చుకోవచ్చు. లబ్ధిదారులకు అనుకూలమైన ప్రాంతాల నుంచి ఇసుకను తీసుకువెళ్లే అవకాశం కల్పించారు. వాగులలో ఇసుక లేకపోతే క్వారీల నుంచి కూడా తెచ్చుకోవచ్చు. ఉచితంగా ఇసుక సరఫరా చేస్తుండడంతో ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు కొంత మేరకు ఆర్థిక భారం తగ్గుతుంది.

# ప్రజా సమస్యలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి



***భువనగిరి రూరల్ జూన్ 27 ప్రభాతవార్త :***

భువనగిరి పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ అధికారులు, సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు హాజరై మాట్లాడుతూ వార్డు అధికారులకు ఉద్యోగ బాధ్యతలను వివరిస్తూ దిశా నిర్దేశం చేశారు. తప్పనిసరిగా ప్రతిరోజు వార్డులలో ఉదయం, సాయంత్రం సందర్శించాలని, ప్రజలకు ప్రతీనిత్యం అందుబాటులో ఉండాలని, ప్రతి వార్డులో కార్యాలయం ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రజలకు నీటి సమస్య, వీధిలైట్ల, శానిటేషన్ సమస్య, మరణ, జనన ధ్రువీకరణ పత్రాల కొరకు, ఇంటి పన్ను విధింపు, మ్యుటెషన్, భవన నిర్మాణం అనుమతులు, వృత్తి వ్యాపార లైసెన్సులు, వాణిజ్యపరమైన పన్నులు, ఆస్తిపన్ను నీటిపన్ను తదితర సమస్యలపై అధికారి అందుబాటులో ఉండి సమస్యను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి వార్డుల వారీగా నిర్మాణ పురోగతిపై సమీక్షి ంచి ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రెవెన్యూ అధికారి, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రయోజనాలను కాపాడడమే బిజెపి లక్ష్యం



***భువనగిరి రూరల్ జూన్ 27 ప్రభాతవార్త***

:ఇందిరా కాంగ్రెస్ ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో శుక్రవారం పట్నం కపిల్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి, దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్ లు హాజరై మాట్లాడుతూ 1971లో జరిగిన ఎన్నికలల్లో ఇందిరాగాంధీ అవినీతికి పాల్పడి గెలిచిందని అలహాబాద్ హైకోర్టు జడ్జి తీర్పు ఇవ్వగా అధికార దాహంతో అత్యవసర పరిస్థితులు సృష్టిస్తూ ఎమర్జెన్సీ విధించి ప్రశ్నించిన వారిని కేసులు పెట్టి జైల్లో పెట్టారని, రాజ్యాంగానికి వ్యతిరేకంగా అధికారంలో కొనసాగాలని అన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఎమర్జెన్సీకి కారణమైనటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండ గాడుతూ ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇందిరా కాంగ్రెస్ సమయంలో ధైర్యంగా ఎదిరించినటువంటి సీనియర్ నాయకులు ఎద్ల నారాయణ రెడ్డి,దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్,వెల్దుర్తి హరినాథ్ ,దొంత వెంకటేష్ , గాదె సత్యనారాయణ, నర్ల నర్సింగా రావు, గుండు బిక్షపతి,మోహన్ లను శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్,రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, వేముల అశోక్,మున్సిపల్ మాజీ చైర్మన్ మాయా దశరథ, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, మండల అధ్యక్షుడు చీర్కా సురేష్ రెడ్డి,చందా మహేందర్ గుప్తా, సుర్వి శ్రీనివాస్, డి లక్షీ ్మనారాయణ, బుర్ర రాకేష్, నీలం రమేష్, ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, ఉపాధ్యక్షులు ఊదరి లక్షి ్మ, బెజ్జంకి రామకృష్ణారెడ్డి, యాట వెంకటేష్, కొల్లోజు సతీష్ కార్యదర్శులు ఇండ్ల సత్యవతి , గుల్లన తిరుమలేష్, కొలిచెలిమ మల్లికార్జున్, రత్నపురం శ్రీశైలం,ఎండీ మహమ్మద్ ,కో కన్వీనర్లు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో పీర్ల పండుగ జరుపుకోవాలి

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్



***రెడ్డిబీబీనగర్, జూన్ 27 ప్రభాతవార్త:***

భక్తిశ్రద్ధలతో కులమతాలకతీతంగా పీర్ల పండుగను ప్రశాంత వాతావరణ జరుపుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో గల అషూర్ ఖానా షాజదా ఇ కాసిం లో మొహరం వేడుకలు ప్రారంభమయ్యాయి. అషూర్ ఖానాలో శుక్రవారం ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి పీర్లకు దట్టీలు సమర్పించి, ఫాతేహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మొహరం పండుగను హిందూ, ముస్లింల మధ్య సఖ్యత, ఐక్యత మతసామరస్యానికి ప్రత్యేకగా జరుపుకుంటారని అన్నారు. ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ హైదర్ హుస్సేన్ జాఫరీ, ముతావలి సయ్యద్ అలీ జాఫరీ, కాసిం జాఫరి అసుర్ ఖాన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు శ్యామ్ గౌడ్, గడ్డం బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు, మాజీ జెడ్పిటిసి భాష బోయిన పెంటయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్, నాయకులు బండమీది జంగయ్య గౌడ్, జల్లి అంజయ్య, చంద్రగాని కొండల్ గౌడ్, ఆకుల శేషు హనుమంతరావు, అరిగే వెంకటేష్, పంజాల శ్రీనివాస్ గౌడ్, అరిగే శ్రీధర్, దేశం విజయ్ గౌడ్, బండమీది శ్రీరామ్ గౌడ్, తోట మహేష్, రామిడి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

***అడ్డగూడూరు, జూన్ 27 ప్రభాత వార్త:***

అడ్డగూడూరు తహశీల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ జీ.వీరారెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి సంబంధించిన వివరాలను తహశీల్దార్ శేషగిరి ను అడిగి తెలుసుకున్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులో రైతులు అందించిన దరఖాస్తులను పరిష ్కరించాలని అధికారులను ఆదేశించారు.




# సన్న బియ్యం పంపిణీ ఈ నెల 30తో ముగింపు

***భువనగిరి రూరల్ జూన్ 27 ప్రభాతవార్త***

:యాదాద్రి భువనగిరి జిల్లాలోని రేషన్ డీలర్లు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యం కార్యక్రమాన్ని ఈ నెల 30 తో ముగించాలని శుక్రవారం అదనపు కలెక్టర్ వీరారెడ్డి ప్రకటన ద్వారా ఆదేశాలు జారీ చేశారు. మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యం పంపిణీ విషయంలో తదుపరి ఎలాంటి పొడగింపు ఉండవని లబ్ధిదారులందరూ 30 వరకు పూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## భువనగిరి వార్త



# సీపీఐ మండల కార్యదర్శిగా ఉట్కూరి నర్సింహ్మా మూడోసారి ఏకగ్రీవం

***రామన్నపేట, జూన్ 27 ప్రభాతవార్త***



భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మండల కార్యదర్శిగా పట్టణానికి చెందిన ఊట్కూరి నరసింహ మూడో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శిగా కళ్లెం రామచందర్ ను ఎన్నుకున్నారు. ఈ మేరకు గురువారం జరిగిన సీపీఐ 18వ మండల మహాసభ మండల మహాసభ మండల కేంద్రంలోని మల్లికార్జున గార్డెన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా నాయకులకు, మండల నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రజా సమస్యల పైన పోరాడుతానని, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను అర్హులైన పేదవారికి అందేలా కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కలెక్టర్ ఆదేశాల మేరకు షోకాజ్ నోటీసులు జారీ చేశాండి

***రామన్నపేట, జూన్ 27 ప్రభాతవార్త***

ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేయగా అయిదుగురు డాక్టర్లు గైర్హాజరు కావడంతో వారికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు డి సి హెచ్ ఎస్ డాక్టర్ చిన్న నాయక్ తెలిపారు. శుక్రవారం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన పరిశీలించారు. పారిశుద్ధం మెరుగు పరచాలని శానిటేషన్ సూపర్వైజర్ కు నోటీసులు జారీ చేశారు. వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడి రెండు రోజుల్లో ఆర్వో ప్లాంటును అందుబాటులోకి తీసుకువచ్చి తాగునీరు అందిస్తామని వారికి తెలిపారు. ప్రతి మంగళవారం ఫిజీషియన్ డాక్టర్ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. గైనకాలజిస్ట్ వైద్యురాలు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు , ఆస్పత్రి వైద్యులతో నర్సింగ్ , ప్యారామెడికల్ సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. బయోమెట్రిక్ హాజరుతోనే వేతనాలు అందించడం జరుగుతుందని సమయపాలన పాటించకుంటే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట వైద్యులు బి వీరన్న, నాగేశ్వరరావు, మాధవచారి, దేవేందర్, రాజ గోపాల్, నవీన్ సింగ్, నర్సింగ్ సూపరింటెంట్ విజయలక్షి ్మ, హెడ్ నర్సులు రాణి, సువర్ణ, ల్యాబ్ అనాలిస్టు శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడమే కాంగ్రెస్ లక్ష్యం

భువనగిరి రూరల్ జోన్ 27 ప్రభాతవార్త : భువనగిరి మున్సిపాలిటీ లోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి కోటి 50 లక్షలు నిధులు మంజూరు చేసిన సందర్భంగా మాజీ కౌన్సిలర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ కమిటీ హాల్ లో శుక్రవారం కాలనీ ప్రముఖులతో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్న స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిధులతో కాలనీలో (యూజీడి) అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, మ్యాన్ హోల్స్ కట్టడం,సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్ చుట్టూ గ్రిల్స్, మూడు షెడ్డుల వద్ద బస్తీ దవాఖాన, మహిళా భవనం, మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలని తీర్మానం చేసినట్లు ప్రకటన ద్వారా తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ కైరం కొండ వెంకటేష్, వడిచర్ల కృష్ణ యాదవ్, వార్డ్ అద్యక్షులు ఎండి అమానతుల్లా, మాటూరి బాలేశ్వర్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు నాకోటి రాము భూపాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, జిట్టా యాదిరెడ్డి, సీనా రెడ్డి, సర్వేసం, ఆంజనేయులు, పాలడుగు శేఖర్, మిత్తింటి భాస్కర్, బింగి భాస్కర్, శేఖర్ రెడ్డి, రాజమోళి, బాల మల్లయ్య, నరసింహ, కవిత తదితరులు పాల్గొన్నారు..

# నీరా పరిశ్రమను ఏర్పాటు చేయాలి

చండూరు,27జూన్,(ప్రభాతవార్త):

మునుగోడు నియోజకవర్గంలో నీరా పరిశ్రమను ఏర్పాటు చేసి కల్లుగీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి వబ్బు వీరస్వామి కోరారు. శుక్రవారం ఆ సంఘం చండూరు మండల 15వ మహాసభ సిపిఐ కార్యాలయం మాదగోని నరసింహ భవనంలో గంటా రమేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా వీరస్వామి హాజరై మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం వెయ్యికోట్లతో సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులు ప్రమాదవశాత్తు చెట్టుపైనుండిపడితే పాతపద్ధతిలో మెడికల్ సర్టిఫికెట్ ద్వారానే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 13కోట్ల ఎక్స్‌గ్రేయా, నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 2కోట్ల 25లక్షల ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి గీత కార్మికుడికి వృత్తిపై పెన్షన్ మంజూరు చేయాలని, సేఫ్టీ యంత్రాలను అందజేయాలని అన్నారు. గీతవృత్తికి సమగ్ర చట్టం కల్పించి ,శిక్షణ కల్పించాలని అన్నారు. సొసైటీ, టిఎఫ్టీలకు లైసెన్సులు వెంటనే మంజూరు చేయాలని, గీత కార్మికులకు ద్విచక్రవాహనం మంజూరు



చేయాలని, సొసైటీలకు చెట్టు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నల్పరాజు రామలింగయ్య, సిపిఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్‌కుమార్, గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లె శంకరయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు, గీత పనివారల సంఘం మండల అధ్యక్షుడు గంట నగేష్, బరిగెల వెంకటేష్, బండమీది వెంకన్న, పాలకూరి సత్తయ్య, గడ్డం నవీన్, పల్లె నరసింహ, బోయపల్లి అంజయ్య, గుణగంటి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.




## రైతన్న ధర్మకాంటాను ప్రారంభించిన నర్సయ్యగౌడ్

చండూరు,27జూన్, (ప్రభాతవార్త):



చండూరు మున్సి పాలిటీ కేంద్రంలోని పడమటితాళ్ల ఎక్స్ రోడ్‌లో నిర్మించిన బిజెపి మున్సి పాలిటీ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్‌కి చెందిన రైతన్న ధర్మకాంటాను మాజీ పార్లమెంట్ సభ్యుడు బూరనర్సయ్యగౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డిలు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ 80టన్నులవరకు తూకం లెక్కించగలిగే ఈ వేబిడ్జిని ప్రజలు, రైతులు, వినియోగదారులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్రనాయకులు మాదగోని శ్రీనివాస్‌గౌడ్, పిల్లి రామరాజుయాదవ్, పోతెపాక సాంబయ్య, దూడల భిక్షంగౌడ్, కోమటి వీరేశం, మంచుకొండ చిన్న భిక్షమయ్య, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం, బిజెపి మండలపార్టీ అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, జిల్లా నాయకులు బొబ్బల మనోహర్‌రెడ్డి, సముద్రాల వెంకన్న, బోడ ఆంజనేయులు, బొడిగ అశోక్‌గౌడ్, నకిరేకంటి లింగస్వామి, భూతరాజు శ్రీహరి, బిజెవైఎం రాష్ట్ర నాయకులు అన్నెపర్తి యాదగిరి, గౌడసంఘం అధ్యక్షులు భీమనపల్లి శేఖర్, పందుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాకాదు...స్థానిక ఎన్నికల భరోసా..

### ...మాజీ ఎంపి నర్సయ్యగౌడ్

చండూరు,27జూన్,(ప్రభాతవార్త):

ప్రభుత్వం అమలు చేస్తున్నది రైతు భరోసాకాదని,.స్థానిక ఎన్నికల భరోసా అని మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం చండూరు మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని, అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా ఎక్కడా తులం బంగారం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. అదేవిధంగా మహిళలకు ఇస్తామన్న 2500 ఇంతవరకు ఎక్కడా ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ పార్టీ నాయకులకు తప్ప నిజమైన అర్హులకు



ఇవ్వడంలేదని మండిపడ్డారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో హామీలు నెరవేర్చని కాంగ్రెస్‌పార్టీకి తగిన బుద్ధిచెప్పి బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ 11 సంవత్సరాల పాలనలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం పథకాలఅమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు. మంత్రులు హెలికాప్టర్లలో తిరుగుతున్నారుతప్ప ప్రజల సమస్యలను, అభివృద్ధిని పట్టించుకోవడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, బిజెపి రాష్ట్రనాయకులు మాదగోని శ్రీనివాస్‌గౌడ్, పిల్లి రామరాజుయాదవ్, దూడల భిక్షంగౌడ్, కోమటి వీరేశం, బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్, బిజెపి మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, జిల్లా నాయకులు బొబ్బల మనోహర్‌రెడ్డి, సముద్రాల వెంకన్న, బోడ ఆంజనేయులు, బిజెవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, బిజెపి నాయకులు అన్నెపర్తి యాదగిరి, భూతరాజు శ్రీహరి, ఇరిగి ఆంజనేయులు, పల్లెగోని చంద్రమౌళి, పులకరం భిక్షమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మంచానికి పరిమితమైనవారికి పింఛన్ ఇంటివద్దనే ఇవ్వాలి

చండూరు,27జూన్,(ప్రభాతవార్త):



ఆరోగ్యం సహకరించక మంచానికే పరిమితమైన వృద్ధులు, వికలాంగులకు ప్రభుత్వం ఇంటివద్దనే ఆసరా పింఛన్ అందించాలని సమాచార హక్కు చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్‌రెడ్డి కోరారు. శుక్రవారం చండూరు తపాలా కార్యాలయంవద్ద పింఛన్‌దారులతో కలిసి ఆయన మాట్లాడుతూఎలక్షన్ టైం సందర్భంగా వృద్ధులు, వికలాంగుల ఇంటివద్దకు వెళ్లి వారి ఓటు తీసుకున్నట్లుగానే ప్రభుత్వం వారికి ఇంటివద్దనే పింఛన్ సౌకర్యం కల్పించాలని అన్నారు.

# యరుగండ్లపల్లిని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతా

### ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ,27జూన్,(ప్రభాతవార్త):

యరుగండ్లపల్లి గ్రామాన్ని అన్నిహంగులతో ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మార్నింగ్‌వాక్‌లో మండలంలోని పల్లెల్లో పర్యటించారు. ఈక్రమంలో మండలంలోని యరుగండ్లపల్లి గ్రామాన్ని చేరుకుని, ఇల్లిల్లు తిరుగుతూ ప్రజలతో మమేకమై గ్రామంలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అందరూ కలిసికట్టుగా ఉండి కమిటీని ఏర్పాటు చేసుకుని పార్టీలకు అతీతంగా ఒకరినొకరు సహకరించుకోవాలన్నారు. గ్రామాల్లో పెరిన రద్దీకి అనుగుణంగా మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ, రోడ్లు తదితర వాటికి విలేజ్ మ్యాప్ సిద్ధం చేయాలని గ్రామాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని





గ్రామకార్యదర్శిని ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలన్నారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, లూజ్‌వైర్లు, ఇండ్లకు సమీపంలో ఉన్నవాటిని వెంటనే మార్చాలని ఏఈని ఆదేశించారు. యరుగండ్లపల్లి చెరువు మ్యాప్‌ను పరిశీలించి, చెరువు ఎప్పుడూ నీటితో ఉండేలా చూడాలని,, చెరువుకింద పంటలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారికి తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇల్లు లేనివారికి ప్రభుత్వం ప్లాట్లు కేటాయించిందని, వాటిని నిరుపేదలకు కేటాయించాలని, అనర్హులు ఆక్రమించినవాటి నినిరుపేదలకు కేటాయించాలని ఎమ్మార్వో, మండల అధికారులకు, ఎంపిడివో, ఎంపిఓలను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట మర్రిగూడ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు రామదాను శ్రీనివాస్, ముఖ్య నాయకులు, యరుగండ్లపల్లి గ్రామముఖ్య నాయకులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు, వివిధశాఖల అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు



చింతపల్లి,27జూన్,(ప్రభాతవార్త):

అర్హులైన ప్రతిఒక్కరికీ ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తాజా మాజీ సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తీదేడు గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో మంజూరైన లబ్ధిదారులకు పట్టాలను అందజేసి, ఇంటి నిర్మాణానికి భూమిపూజ నిర్వహించి, నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి పేదవానికి సొంతింటికల నెరవేర్చేందుకు కాంగ్రెస్‌ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే అభివృద్ధి పథకాలను ప్రతి ఒక్కరికీ అందేవిధంగా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే బాలునాయక్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. విడతలవారిగా ప్రతిఒక్క నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్‌యాదవ్, పాండురంగారావు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాయికుమార్ మృతి బిజెపిపార్టీకి తీరని లోటు

### కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి శ్రేణులు

మర్రిగూడ,27జూన్,(ప్రభాతవార్త):

మర్రిగూడ మండల బిజెపి యువ నాయకుడు పానగంటి సాయికుమార్ మృతిపట్ల పార్టీ మర్రిగూడ మండలం తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. గంగిడి మనోహర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు డా. నాగంవర్షిత్‌రెడ్డిలు శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు. సాయికుమార్ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్‌మోర్చా అధికార ప్రతినిధి యాస అమరేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రాజేందర్ నాయక్, జిల్లా నాయకులు గ్యార గోపాల్, యాస అశోక్‌రెడ్డి, పందుల రాములుగౌడ్, వేనేపల్లి



శ్రీనివాసరావు, గ్యార యాదగిరి, సీనియర్ నాయకులు గుమ్మకొండ అశోక్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మండల నాయకులుఅంబాల రమేష్, సిలివేరు వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు: సిఐ కే.నాగరాజు

*చిట్యాల, జూన్ 27, ప్రభాతవార్త*

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నార్కెట్పల్లి సీఐ కే నాగరాజు పేర్కొన్నారు. చిట్యాల పోలీస్ స్టేషన్లో మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన అఖిలపక్ష రాజకీయ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం చేసే వారిపై, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై, నిరంతరాయంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై, మైనర్లు వాహనాలు నడిపిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సోషల్ మీడియాలో మహిళల, యువతుల పట్ల అసభ్యంగా ప్రవరిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు . ఆసాంఘీక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారాన్ని ఇచ్చిన వారి గోప్యతను పాటిస్తామని ఆయన ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ.. ఇకపై అసాంఘీక కార్యకలపాలకు పాల్పడే వారిని విడిపించి రక్షించేందుకు ఎలాంటి ప్రయత్నాల పైరోవిలు చేయమని, పోలీస్ స్టేషన్ కు రామని, పోలీసులకు విధులకు ఆటంకం కలిగించమని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో



తహసీల్దార్ జి .క్రిష్ణనాయక్, ఎస్ ఐ అఫ్రీస్ నసీహా, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమిటిరెడ్డి చినవెంకట్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శేపూరి రవీంధర్, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి క్రిష్ణ, మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, మున్సిపాలిటీ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అధ్యక్షులు జడల చినమల్లయ్య, పొన్నం లక్ష్మయ్యగౌడ్, గుండాల సరేష్ గౌడ్, సీపీఎం కార్యదర్శి బొబ్బల సుధాకర్ రెడ్డి, బీజేపీ నాయకులు మాస శ్రీనివాస్, చికిలంమెట్ల అశోక్, కునూరు సంజయ్ దాస్ గౌడ్, కన్నెబోయిమహాలింగం, నాయకులు బెల్లి సత్తయ్య, మారగోని ఆంజనేయులుగౌడ్, ఇబ్రహీం, చేర్కుకుపల్లి శ్రీశైలం, బొబ్బల రామ్ రెడ్డి, మెట్టు మనోహర్, అగు అశోక్ పాల్గొన్నారు.




## కేతేపల్లి నూతన తహసిల్దార్ పదవి బాధ్యతలు స్వీకరించిన రమాదేవి

*ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 27*



నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం నూతన తహసిల్దారుగా ఉదరగుడి ఉమారాణి పదవీ బాధ్యతలు స్వీకరించారు, ఉమారాణి సంగారెడ్డి నుండి బదిలీపై కేతేపల్లి కి వచ్చారు, డిప్యూటీ ఎమ్మార్వో సత్తార్ సాబ్ శాలువాతో సత్కరించి సన్మానం చేశారు, రెవెన్యూ సిబ్బంది కేతేపల్లి ఆర్ఐ వెంకన్న, రామ చంద్రయ్య ఆర్ ఐ,జూనియర్ అసిస్టెంట్ వంటపాక నాగరాజు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు,సిబ్బంది బొకేతో ధన్య వాదములు తెలియజేశారు.

## నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యం

**బిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాల నరసింహగౌడ్**



**కట్టంగూర్, జూన్ 27, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండలకేంద్రంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన కడమంచి చిన్న మారయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల నాయకులు, పెద్ది ఫౌండేషన్ చైర్మన్ పెద్ది బాల నరసింహగౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి రూపాయలు ఐదువేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాలు గౌడ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవటం లక్ష్యంగా పనిచేస్తానని వెల్లడించారు. కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహగౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చౌగోని జనార్ధన్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రెడ్డిపల్లి మనోహర్, ఐతగోని సైదులు, అంతటి రమేష్, మేడి రాములు, కళ్లెం నాగేశ్వరరావు, కడమంచి హుస్సేన్, యరుకల మల్లేష్ గౌడ్, పోగుల సాయి కుమార్ గౌడ్, గాంధీ నగర్ కాలనీ వాసులు లక్ష్మయ్య, చలమంద, భాష, వెంకన్న, శ్రీను, మహేష్, యాదగిరి, వీరస్వామి, స్వామి, భీమయ్య, లతీఫ్, గురు శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## వెలిమినేడు పాలసంఘం నూతన డైరెక్టర్లకు సన్మానం



**చిట్యాల రూరల్, జూన్ 27, ప్రభాతవార్త :** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో నల్గొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సహాయక సహకార యూనియన్ మదర్ డెయిరీ (పాల సంఘం) లో ఖాళీ అయిన డైరెక్టర్ స్థానాలకు శుక్రవారం ఎన్నికలు నిర్వహించగా డైరెక్టర్లుగా కొంపల్లి వెంకటేష్ గౌడ్, నోముల కళమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లను చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, అద్దెల లింగారెడ్డిలు స్థానిక నాయకులతో కలిసి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, మాజీ సర్పంచులు దేశబోయిన మల్లమ్మ పాపయ్య, సామిడి మోహన్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి నాయకులు కొంపల్లి వెంకట్ రెడ్డి, చీమల వీరేశం, అంతటి నర్సింహ గౌడ్, టేకుల అంజిరెడ్డి, కాటం సత్తయ్య, ఏనుగు పద్మారెడ్డి, చిరగోని శ్రీశైలం, గోలి గణేష్, బైకాని నాగరాజు, చింతకింది వెంకటేష్, కూరాకుల సురేష్, సంఘం డైరెక్టర్లు ఏనుగు మల్లారెడ్డి, దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేడగోని అంజయ్య, ఏనుగు చంద్రకళ, ఉంగరాల పటేల్, గడ్డం సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పాల సంఘం అధ్యక్షురాలిగా బత్తుల శారద ఎన్నిక



**చిట్యాల రూరల్, జూన్ 27, ప్రభాతవార్త :** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని నల్గొండ రంగారెడ్డి పాల ఉత్పత్తి దారుల మహిళ పరస్పర సహాయక సహకార సంఘానికి ( పాల సంఘం) ఖాళీ అయిన రెండు డైరెక్టర్ స్థానాలకు నూతనంగా ఇద్దరు ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన ఎన్నికల్లో పోల్ రెడ్డి శైలజ, అచ్చిన అంజమ్మలు మాత్రమే నామినేషన్లు వేయగా ఆయా డైరెక్టర్ స్థానాలకు వారు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కందిమళ్ల జోగారెడ్డి ప్రకటించారు. అనంతరం సంఘం అధ్యక్షురాలిగా బత్తుల శారదను డైరెక్టర్లు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఎన్నికల అధికారి ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతిఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఆమెను పలువురు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, బత్తుల నర్సింహ గౌడ్, కొయగూర నర్సింహ, బండ అంజయ్య, చెరుకు స్వామి, గోపగోని నర్సింహ, బత్తుల సత్తయ్య గౌడ్, బత్తుల మల్లేష్ గౌడ్, దోర్నాల రామచంద్రయ్య, బుస్సు భిక్షపతి, గోపగోని నర్సింహ, బండ లింగస్వామి, గోపగోని రామదాసు, చెరుకు రామలింగం, నక్కెర్తి శ్రీను, రెడపాక రాములు, రెడపాక యాదయ్య, రెడపాక స్వామి, వలిగొండ శ్రీను, నమ్ముల నరేందర్, పోల్ రెడ్డి మహేందర్, రత్నం దశరథ, సంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు.

## భూభారతిలో వచ్చిన రైతు సమస్యలు పరిష్కరించాలి : బిజెపి



**కట్టంగూర్, జూన్ 27, ప్రభాతవార్త,** భూ భారతిలో రైతుల నుండి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో ఆర్డీవోకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి భూ భారతిలో వచ్చి ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా వీలైనంత తర్వగా రైతుల సమస్యలను పరిష్కరించాలని, ఎందుకంటే గత ప్రభుత్వంలో కట్టంగూర్ మండలంలో భూములకు సంబంధించి అనేక ఫిర్యాదులు వచ్చినాయని, వాటిని ఈ రోజు వరకు కూడా పరిష్కరించలేదని ఆర్డీవోకు అందజేసిన వినతి పత్రంలో వివరించారు. ఇప్పటికైనా భూభారతిలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించి, రైతులకు న్యాయం చేయాలని వినతి పత్రంలో కోరారు. ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన వారిలో బిజెపి జిల్లా నాయకులు పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నీలం నాగరాజు గౌడ్, బూత్ అధ్యక్షులు గంజి ఆంజనేయులు, నాగచైతన్య పాల్గొన్నారు.

## బార్ అండ్ రెస్టారెంట్ కు జరీమాన

*చిట్యాల, జూన్ 27,ప్రభాతవార్త*



చిట్యాల మునిసిపాలిటీలోని కనకదుర్గా బార్ అండ్ రెస్టారెంట్ పై వచ్చిన ఫిర్యాదు మెరకు మున్సిపల్ అధికారులు శుక్రవారం బార్ లో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బార్ లోని వంట గదితో పాటు, మూత్రశాలల నిర్వహణ సరిగా లేక అపరిశుభ్రంగా ఉన్నాయి. దీంతో మున్సిపల్ అధికారులు భారీ యాజమాన్యానికి రెండు వేల రూపాయల జరిమానను మున్సిపల్ విధించారు. మరొకసారి తనిఖీలలో ఇలాంటి పరిస్థితులు ఉంటే తగిన చర్యలు తీసుకుంటామని వారు బార్ యజమాన్యానికి మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రవణ్ వార్డు ఆఫీసర్ సురేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బార్ అండ్ రెస్టారెంట్ పై ఫిర్యాదు

*.చిట్యాల, జూన్ 27, ప్రభాతవార్త*



చిట్యాల పట్టణంలో ని కనకదుర్గా బార్ అండ్ రెస్టారెంట్లోనిబంధనల మెరకు వసతులు కల్పించటం లేదని, ఆహార పదార్థాలలో నాణ్యత లేదని వెంటనే బార్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీజేపీ నాయకుడు కునూరు సంజయ్ దాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు శుక్రవారం మున్సిపల్ కమీషనర్ దండు శ్రీనుకు ఫిర్యాదు చేశారు. బార్ లో వినియోగదారుల ఇచ్చే ఆహార పదార్థాలలో నాణ్యత లేదని, తక్కువ పరిణామం లో ఆహార పదార్థాలను ఇస్తున్నారని, అధిక ధరలకు విక్రయిస్తున్నారని. మూత్రశాలల నిర్వహణ లేకపోవటంతో అపరిశుభ్ర వాతావరణంలో భార్ నిర్వహణ జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్. నాయకులు చికిలంమెట్ల అశోక్. కన్నెబోయిన మహాలింగం పాల్గొన్నారు.

# తిప్పర్తిలో ధాన్యం తేమ యంత్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

జూన్ 27 ప్రభాతవార్త తిప్పర్తి

వ్యవసాయ సీజన్లో ధాన్యం పండించిన రైతులకు ఎదురయ్యే ప్రధాన సమస్య దాన్యం లో తేమ శాతం ఎక్కువగా ఉండడం. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర వచ్చేందుకు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చినట్లయితే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను రైతులు పొందేందుకు అవకాశం ఉంటుంది. అవగాహన లోపం ,ధాన్యం వెంటనే మార్కెట్ కు తరలించాలనే ఆత్రుత తో రైతులు పంట కోత తర్వాత ధాన్యాన్ని నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల కు తరలించడం వల్ల తేమశాతం ఎక్కువగా ఉండడం వల్ల ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు ఏర్పడుతున్న విషయం తెలిసిందే. దీనివల్ల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో రోజుల తరబడి ఉంచి ఆరబెట్టాల్సి రావడం, ఈ సమయంలో వర్షం కురిస్తే తిరిగి ధాన్యం తడవడం ,ఇటు రైతులు, అటు కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, ప్రభుత్వం అనేక సమస్యలను ఎదుర్కొంటున్న విషయాన్ని మనం చూస్తున్న విషయమే. ఈ సమస్య లన్నింటిని అధిగమించేందుకు రైతులు తెచ్చిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు ప్రభుత్వం ప్రయోగాత్మకంగా అత్యంత నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన దాన్యం ఆరబెట్టే





కొత్త యంత్రాలను కొనుగోలు చేస్తున్నది. ఇందులో భాగంగా నల్గొండ జిల్లా యంత్రాంగం 2 మొబైల్ గ్రైన్ డ్రయర్లను ఒక్కోటి 14 లక్షల 40 వేల రూపాయల వ్యయంతో కొనుగోలు చేయడం జరిగింది. తాత్కాలికంగా వీటిని ఒకటి తిప్పర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్లో మరొకటి మిర్యాలగూడ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా తిప్పర్తి మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన సంచార గ్రైన్ డ్రయర్ యంత్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమను ఆరబెట్టే యంత్రం పనితీరు, ప్రయోజ నాలు ,ఇబ్బందులు అన్ని విషయాలను అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. వెంటనే యంత్రం సరఫరా చేసిన ప్రతినిధులను పిలిపించి యంత్రం పని తీరును పరిశీలించి వచ్చే సీజన్ లో రైతులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు చేసిన ఈ ధాన్యం తేమ ఆరబెట్టే యంత్రం తేమ శాతం ఎక్కువగా ఉన్న సమయంలో 17 శాతానికి తగ్గించే అవకాశం ఉంది. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు ,జిల్లా పౌర సరఫరాల మేనేజర్ హరీష్ , మార్కెటింగ్ సెక్రెటరీ శ్రీధర రాజు, తిప్పర్తి తహసిల్దార్ పరశురాము, ఎంపీడీవో, వెంకటేశ్వర రెడ్డి. జిల్లా కాంగ్రెస్ నాయకులు ముత్తినేని శ్యాంసుందర్. తిప్పర్తి మండల వ్యవసాయ అధికారి సన్నీ రాజ్. తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## నల్లగొండ వార్త

# సబ్ మార్కెట్ యార్డులో 5 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి స్థల పరిశీలన

కలెక్టర్ ఇలా త్రిపాఠి



**కనగల్ మండలం జూన్ 27, ప్రభాత వార్త:** కనగల్ మండలంలోని సబ్ మార్కెట్ యార్డులో 5 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ కోసం కొత్తగా రెండు గోదాముల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం మార్కెట్ యార్డులో స్థల పరిశీలన చేశారు. అనంతరం కనగల్ పోలీస్ క్వాటర్స్ లో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభమైన ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ని ఆమె సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించి పాఠాలను బోధించారు. వారి వెంట మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు. సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్న కలెక్టర్ గారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# 29న వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల ఉమ్మడి జిల్లా మహాసభ

నల్గొండ టౌన్ జూన్ 27,ప్రభాతవార్త

తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(దిగగి) నల్లగొండ ఉమ్మడి జిల్లా మహాసభలు ఈనెల 29న ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు నల్లగొండలోని బస్టాండ్ పక్కన గల ఎంవిఎన్ ట్రస్ట్ భవన్ లో నిర్వహిస్తున్నామని ఆ సంఘం జిల్లా నాయకులు పులికంటి భాస్కర్ తెలిపారు. శుక్రవారం ఎంఈఎన్ ట్రస్ట్ భవన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఉద్యోగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అరికట్టాలని, వైద్య ఆరోగ్యశాఖలో ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ విధానాలను ఆపాలని, కాంట్రాక్ట్స్,ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరిని యధావిధిగా రెగ్యులర్ చేయాలని,గత 28 సంవత్సరాలుగా రాజీలేని పోరాటాలు చేస్తున్న సంఘం అని అన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేసి, మొత్తం వైద్య ఆరోగ్యశాఖలోనే పోరాడే సంఘంగా గుర్తింపు వచ్చింది అని అన్నారు. ఇప్పటికీ వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న అన్ని క్యాడర్ల కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, రెగ్యులర్ ఉద్యోగులు అనేక సమస్యలతో సతమతమవు తున్నారని, ఈ సమస్యల పరిష్కారానికి ఈ మహాసభలు ఒక వేదిక కాబోతున్నాయి, అలాంటి మహాసభలకు మెడికల్ అండ్ హెల్త్ లో అన్ని క్యాడర్ల ఉద్యోగులు తప్పకుండ హాజరై మీ యొక్క సలహాలు సూచనలు



అందించి మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ మహాసభలకు యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ భూపాల్, అధ్యక్షులు ఫసీయొద్దిన్, ప్రధాన కార్యదర్శి యాదా నాయక్,ఉపాధ్యక్షులు బలరాం, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవు తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, టౌన్ కన్వీనర్ అవుట రవీందర్ పాల్గొన్నారు.

# మొహరం పండుగకు వీధిలైట్లు ఇతర సౌకర్యాలు కల్పించాలి

మున్సిపల్ కమిషనర్ కు వినతి



**నల్గొండ టౌన్ జూన్ 27, ప్రభాతవార్త:** ఈనెల 28 నుండి జులై 6 వరకు జరుగుతున్న మొహరం పండుగ సందర్భంగా పట్టణంలో వీధిలైట్లు వేయాలని, వీధులు శుభ్రపరచాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ హాశం, అశుర్ఖాన్ బడేనాల్ సాహెబ్ కాన్సిట్యూషన్ ఆఫ్ మేనేజ్మెంట్ కమిటీ ఎం ఏ మోహిజ్ తాహెర్ లు కోరారు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ ను కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొహరం పండుగ సందర్భంగా పది రోజులపాటు నల్గొండ పట్టణంలో పీర్లు నిలిపి చివరి రోజు జులై 6న నల్గొండ పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు చేస్తూ రాత్రి 11 గంటలకు తిరిగి వచ్చును ఊరేగింపు సందర్భంగా అన్ని ప్రాంతాలకు వీధిలైట్లు వేయాలని, ప్రతిరోజు వీధులు శుభ్రపరచాలని కోరారు. ప్రత్యేకంగా బడేనాల్ సాహెబ్ వీధిలో అన్నివోట్ల వీధిలైట్లు వేయాలని ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మురికి కాలువలు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, అశ్రుఖాన్ బడేనాల్ సాహెబ్ కాన్సిట్యూషనల్ మేనేజ్మెంట్ కమిటీ ఎండి ఖదీర్ ఖాన్, ఎండి షోను, ఎండి అర్బజ్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి తో పాటు బాధ్యతలు పెరుగుతాయి

6గురు ఏఎస్ఐ లకు ఎస్ఐ లుగా పదోన్నతి..

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ టౌన్ ప్రభాత వార్త జూన్ 27 :** పదోన్నతి పొందిన ఎస్ఐలకు పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఆరుగురు ఏఎస్ఐ లకు, ఎస్.ఐలుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ స్టార్ లను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని, పోలీసు స్టేషనుకు వచ్చే పిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడుతూ సమస్యను పరిష్కరించే దిశగా పని చేస్తూ తమకు అప్పగించిన విధులను క్రమ శిక్షణతో బాధ్యతతో పని చేయాలని అన్నారు. అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు సంఘం అధ్యక్షుడు జయ రాజు, పదోన్నతి పొందిన ఎస్ఐ లు తదితరున్నారు

# యల్లాపురం తండలో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులకు నియామక పత్రం అందజేత

**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జూన్27:** మండల పరిధిలోని ఎల్లాపురం తండాలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని ఆ పార్టీ సీనియర్ నాయకులుభీమ్లా నాయక్ అన్నారుశుక్రవారం ఎల్లాపురం తండాలోని 20 మంది ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులకు నియామక పత్రాలను అందజేయడం జరిగిందిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల అధికారంలో ఉన్న ఎల్లాపురం తండలో ఒక్క ఇల్లు కూడా కట్టించి ఇవ్వలేదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి 18 నెలలు కాకముందే 20 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేసి నియామక పత్రాలను అందించారని అన్నారు దశలవారీగా ప్రతి పేదవానికి ఇల్లు కట్టించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని బిఆర్ఎస్ నాయకులు కల్పించే అపోహలకు ప్రజలు నమ్మకూడదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దలు జానా రెడ్డి స్థానిక ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి లబ్ధిదారుల తరఫున కాంగ్రెస్ పార్టీ ఎల్లాపురం గ్రామ కమిటీ తరఫున ధన్యవాదాలు తెలియజేశారుఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శేఖర్, హౌసింగ్ అధికారి గోపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర విజయ్, కోర్ర శంకర్ నాయక్,నాగ, హనుమంతు,లక్ష్మాన్, శంకర్, సైదా,రాజా ,పరంగాన్, బుజ్జి,సక్రి, భాను,హరి,కవిత, తదితరులు పాల్గొన్నారు



## బాధ్యులు ఎవరైనా ఎంతటి వారైనా వదిలిపెట్టం...

### వాహనాలను సీజ్ చేస్తాం

*రాజాపేట జూన్ 27 ప్రభాతవార్త*

రాజపేట మండలం చెల్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని మల్లవాని కుంట లోని పట్టా భూమిలోని మట్టి అక్రమ తరలింపు పై చట్టపరమైన చర్యలన్నీ తీసుకుంటామని బాధ్యులపై కేసు నమోదు చేసి వాహనాలన్నీ సీజ్ చేయనున్నట్లు మట్టిని రికవరీ చేసి పదిరెట్ల జరిమానా విధించబడుతుందని భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం రాజపేట తహసిల్దార్ కార్యాలయంలో యాదగిరిగుట్ట రూరల్ సీఐ మాదాసు శంకర్ గౌడ్ తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత ఎస్సై అనిల్ కుమార్ లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వాటికి మట్టి తరలింపు విషయంలో మైనింగ్ శాఖ ఇరిగేషన్ రెవెన్యూ పోలీస్ శాఖ ఇలా అనుమతులు ఉంటాయని మలుపు వానికుంట మట్టి తరలింపు కు అనుమతులు లేవని ఆయన స్పష్టం చేశారు. ఈనెల 24వ తేదీ అర్ధరాత్రి పక్కా సమాచారంతో రాజపేట ఎస్సై అనిల్ కుమార్ సంఘటన స్థలానికి వెళ్లి అక్కడున్న 23 టిప్పర్లు స్వాధీనం చేసుకున్నట్లు ప్రస్తుతం పోలీస్ కంట్రోల్ లోనే అవి ఉన్నాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలింపు జరిగిందని పట్టా భూములో అయినా శిఖం భూములైన మట్టి తరలించేందుకు అనుమతి తప్పనిసరి అన్నారు. పరిస్థితిని బట్టి ఇరిగేషన్ శాఖ ఫిర్యాదుతో పోలీసులు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయనున్నట్లు చెప్పారు. ఇలాంటి పరిస్థితుల పునరావృతం అయితే బైండోవర్ కేసులు నమోదవుతాయని హెచ్చరించారు. ఆగస్టు 15లోగా భూభారతి ఫిర్యాదులన్నిటికీ పరిష్కారం : ఈనెల 20వ,



తేదీ వరకు సాగిన భూభారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులన్నింటికీ ఆగస్టు 15వ, తేదీలోగా పరిష్కారం అవుతాయని ఆర్డీవో కృష్ణారెడ్డి తెలిపారు. 11 మండలాలలోనూ 10, 042 దరఖాస్తులు వచ్చాయని రాజపేట మండలంలో 1083 దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రస్తుతం రిజెక్టు చేసిన దరఖాస్తులు పరిశీలించాల్సిన దరఖాస్తులు వేరు చేసినట్లు , రిజెక్ట్ చేసిన దరఖాస్తులు కారణాలు తెలుపుతూ రైతుకు పోస్ట్ ద్వారా లెటర్ పంపనున్నట్లు ఆర్డీవో చెప్పారు.

## ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పనులలో ఆశించిన పురోగతి లేదు: ఉత్తమ్

**మండలంలో ఎత్తిపోతల పథకాల పనులను పరిశీలించిన మంత్రి**

**భూ సేకరణ విషయంలో రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు ఉత్తమ్ సూచన**

**ఎం బి సీ ఎత్తి పోతల పథకం వలన నియోజక వర్గం సస్యశ్యామలం**

**రైతులు, ప్రజలు అభివృద్ధికి సహకరించాలి**

చింతలపాలెం ( ప్రభాత వార్త) జూన్ 27:

ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పనులలో ఆశించిన పురోగతి లేదని రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు..శుక్రవారం చింతలపాలెం మండలం పాత వెల్లటూరు వద్ద నిర్మాణంలో ఉన్న ఎంబిసి లిఫ్ట్ పనులను, నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ పనులను, దొండపాడు వద్ద గల రాజీవ్ ఎత్తిపోతల పథకం పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి మంత్రి ఉత్తమ్ పరిశీలించారు. సంబంధిత అధికారులను పనుల పురోగతి వివరాలను అడుగగా 78 ఎకరాల భూ సేకరణ పూర్తి కాగా, మరో 113 ఎకరాల సేకరణ మిగిలి ఉందని, పంప్ హౌజ్ నిర్మాణ పనులు ముడింట రెండు వంతులు పూర్తయిందని, . 20 కి.మీ పైప్ లైన్ పరచాల్సి ఉండగా ఒక కి.మీ పూర్తయినట్లు ఇరిగేషన్ ఎస్ఈ రమేష్ బాబు వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పనులు ఆలస్యం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. పంప్ హౌజ్ నిర్మాణం, రైతుల నుండి భూసేకరణ వేగవంతం చేయాలని , ఎక్కువ మిషనరీ, మనుషులను ఏర్పాటు చేసుకొని పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులకు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. భూములు కోల్పోయిన రైతులకి నష్ట పరిహారం



విషయంలో అన్యాయం జరగకుండా రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్ కు సూచించారు. ఇప్పటికే ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తి పోతల పతాకంపై అనేక సార్లు రివ్యూ నిర్వహించామన్నారు. 191 ఎకరాల భూసేకరణతో 53 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని, మూడు మండలాలలో 19,295 మంది రైతులు లబ్ధి పొందుతారని తెలిపారు. ఎంబీసి పథకంరాష్ట్ర చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందని వెల్లడించారు. అందుకు ు రైతులు, ప్రజలు సహకరించాలని, హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉంచుటకు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు తెలిపారు. తదనంతరం నక్కాగూడెం ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం దొండపాడు రామాపురం క్రాస్ రోడ్ వరకు 20 కోట్లతో నిర్మించిన డబుల్ రోడ్డు ను ప్రారంభించారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దొండపాడు గ్రామం ఒక్కప్పుడు మారుమూల ప్రాంతం అని రోడ్లు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు నిర్మించి గ్రామం లో మోలిక వసతులు కల్పించి ప్రజల ఆస్తుల విలువలను పెంచి అభివృద్ధి చేయటం జరిగిందనారు. నేడు చాలా చైతన్య వంతమైన గ్రామంగా మారిందని ఇక్కడ ఇప్పుడు భూముల ధరలు కోదాడ, హుజూర్ నగర్ పట్టణాలకు పోటీగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ శివ ధర్మ తేజ, సత్యనారాయణ ఆర్ !! బి ఎస్ ఈ సీతారామయ, డి ఈ రమేష్, ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపిడిఓ భూపాల్ రెడ్డి, కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, కోదాడ రూరల్ సిఐ రజిత రెడ్డి, పోలీస్ , రెవిన్యూ సిబ్బంది నాయకులు కొండారెడ్డి, ఇంద్రారెడ్డి, సీతారెడ్డి, చొక్లా నాయక్, దాదా బుడే, కొట్టే సైదేశ్వరరావు పాల్గొన్నారు.

## పంచలోహ విగ్రహం అంటూ మోసం చేసిన కేసులో నలుగురి అరెస్ట్

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 27 ప్రభాతవార్త*

పంచలోహ విగ్రహం అని చెప్పి ఇత్తడి విగ్రహాన్ని అమ్మిన కేసులో నలుగురిని అరెస్ట్ చేసినట్లు సిఐ జి.చరమందరాజు తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం పల్నాడు జిల్లా దుర్గి మండలం అడిగొప్పల గ్రామానికి చెందిన చల్లా పెద్దిరాజు, బత్తుల శ్రీనులు తమ వద్ద పంచలోహాల పురాతన వినాయక విగ్రహం ఉందని దానిని గృహంలో పెట్టుకుంటే కలిసి వస్తుందని మాయమాటలు చెప్పి విగ్రహాన్ని అమ్మడం కోసం ప్రయత్నిస్తున్న క్రమంలో కోదాడకు చెందిన ఉప్పుతల వినయ్, మద్దెల రజినీకుమార్‌లను సంప్రదించారని తెలిపారు. ఈ విషయంలో నలుగురు ముఠాగా ఏర్పడి విగ్రహాన్ని గురువారం హు జూర్‌నగర్



పట్టణంలోని ఫణిగిరిగట్టు వద్ద ఉన్న ఎస్‌కె.మదార్‌కు మాయమాటలు చెప్పి రూ.లక్షలు విలువ చేసే విగ్రహాన్ని కేవలం తక్కువ ధరకే ఇస్తామ ని అమ్మడానికి ప్రయత్నించి మొదట రూ.1000లు తీసుకున్నారని, మదార్ ఈ విషయంలో సందేహించి విగ్రహం చూపిస్తేనే మిగతా డబ్బులు వెంటనే ఇస్తానని చెప్పగా వారు విగ్రహం ఇచ్చారని అది ఇత్తడి విగ్రహంగా గుర్తించి మదార్ వారిని నిలదీయగా అక్కడ నుంచి పరారయ్యారని బాధితుడు పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించగా వారిని పాత బస్టాండ్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో పల్నాడు జిల్లాకు చెందిన చల్లా పెద్దిరాజు, బత్తుల శ్రీ నుతోపాటు కోదాడకు చెందిన ఉప్పుతల వినయ్, మద్దెల రజినికుమార్‌లను అరెస్ట్‌చేసి కోర్టుకు రిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ బలరాంరెడ్డి, ఐడి పార్టీ సిబ్బంది నాగరాజు, శంభయ్యలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు ఆర్యవైశ్యులు సిద్ధంగా ఉండాలి



*కోదాడ, జూన్ 27, ప్రభాతవార్త:*

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఆర్యవైశ్య సోదరులు సంసిద్ధంగా ఉండాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక జి పెప్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సంఘ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడారు. సేవా రంగంలో అత్యున్నత స్థానంలో ఉన్న ఆర్యవైశ్యులు రాజకీయ రంగంలో సైతం రాణించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వార్డు మెంబర్ నుండి మున్సిపల్ చైర్మన్ ఎంపీపీ జడ్పిటిసి తదితర పదవుల కోసం జరిగే ఎన్నికలలో పోటీ చేసేందుకు ఆసక్తి కలవారు సిద్ధంగా ఉండాలన్నారు. సేవా రంగంలో అనుభవం ఉన్న ఆర్య వైశ్యులు రాజకీయాలలో సైతం సేవా దృకృథంతోనే పనిచేస్తారని ఆలోచన ప్రజలలో ఉంటుందన్నారు. ఆర్య వైశ్యులు తమ తమ నచ్చిన పార్టీల నుండి టికెట్లు సాధించుకోవడం గాని, లేదా ఇండిపెండెంట్గా పోటీ చేసినా గాని ఆర్యవైశ్య సంఘం నుండి సదరు అభ్యర్థులకు పూర్తి మద్దతును కూడగడతామన్నారు. రాజకీయ రంగంలో రాణించినప్పుడే ఆర్య వైశ్యులు ఆర్థికంగా, సామాజికంగా ఇంకా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. ఆ దిశగా ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు ప్రయత్నించి సఫలీకృతులు కావాలని వారు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘ నాయకులు పైడిమర్రి వెంకటనారాయణ, ఒరుగంటి ప్రభాకర్, కుకడపు బాబు, పైడిమర్రి నారాయణరావు ,ఒరుగంటి కిట్టు ,గరినే శ్రీధర్, ఇమ్మడి రమేష్, జల్లా జనార్ధన్, జగిని ప్రసాద్, చల్లా అశోక్, గాదంశెట్టి శ్రీనివాసరావు, నూనె నాగన్న, గుడు గుంట్ల సాయి తదితరులు పాల్గొన్నారు.



## దోమల మందు పిచికారి

*మునగాల జూన్ 27 ప్రభాతవార్త*

మ్తండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ కేజీబీవీ పాఠశాలలో దోమల మందులు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. హాస్టల్ వార్డెన్లు కేజీ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆరోగ్య సంబంధ సలహాలు ఇవ్వడంతో పాటు వారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. హాస్టల్ విద్యార్థులు పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకునే విధంగా చూసుకోవాలన్నారు. విద్యార్థులు అనస్వతగ్గు కాకుండా ముందస్తుగా ఆరోగ్యపరమైన సూచన అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అక్షయ వైద్య సిబ్బంది సురేష్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 27 ప్రభాతవార్త*

రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు దీటుగా రిటైర్డ్ అయిన ఉద్యోగ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు పెన్షన ర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు. శుక్రవారం ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో రిటైర్డ్ ఉద్యో గుల సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహించారు. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు రాబోతున్న నూతన పెన్షన్ విధాన ంపై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా చేయడంతో కేంద్రం ఆ చట్టం విషయంలో పునరాలోచనలో పడిందన్నారు. తమ పోరాటాల ఫ లితంగా పెండింగ్‌లో ఉన్న రూ.180 కోట్ల మెడికల్ బిల్లుల బకాయిలు చెల్లించడం జరిగిందన్నారు. హెల్త్‌కార్డ్‌లు ఇచ్చే వరకు ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్ష నర్లు పోరాటాలు చేస్తూనే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం పట్టణ అధ్యక్షుడు చెన్నా సోమయ్య,అంకతి అప్పయ్య, మోయినుద్దీన్, కొప్పుల వీరారెడ్డి,వేనేపల్లి శ్రీనివాసరావు, ఎం.ఎస్.ఎన్

# అనుమతిలేని పుస్తకాల విక్రయం పాఠశాల సీజ్

## -ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో పాఠశాల ఎదుట ధర్నా

*మిర్యాలగూడ, జూన్ 27 ప్రభాతవార్త*

ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఎలాంటి అనుమతులులేకుండా పుస్తకాలు విక్రయిస్తున్న పాఠశాలలు సీజ్ చేసినట్లు ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులుమూడావత్ జగన్‌నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని నారాయణ విద్యాలయం అవరణలోఎలాంటి అనుమతులు లేకుండా, పాఠ్య, నోట్ పుస్తకాలు విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండివేలాది రూపాయలు దోచుకుంటున్న విషయమై పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించి మండల విద్యాధికారి లావూరిబాలునాయక్‌కు సమాచారం ఇవ్వగా ఘటన స్థలాన్ని పరిశీలించిన అయన పాఠశాల సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ మిర్యాలగూడలో విద్యా వ్యాపారం యధేచ్ఛగా కొనసాగుతుందని, దీనిపై అధికారుల నియంత్రణ కొరవడంతో



ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వివిధ పేర్లతో అక్రమఫీజులు వసూళ్లతో పాటు పాఠ్య, నోట్ పుస్తకాలు, యూనిఫామ్, టై, బెల్టు, షూస్‌ల విక్రయాల పేరుతో దోపిడికి పాల్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, డివిజన్ కమిటి సభ్యులు బన్నీ,మోహన్, సాయి, చరణ్ తదిరతులు పాల్గొన్నారు.

# కృత్రిమ గర్భాదారణ పై అవగాహన కల్పించాలి

*త్రిపురారం. ప్రభాతవార్త:*

పశువులకు కృత్రిమ గర్భధారణ పై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా పశువులకు శాఖ అధికారి డాక్టర్ జి. వి రమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక పశువైద్య ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పశువులకు అందిస్తున్న వివిధ రకాల వైద్య చికిత్సలు మందుల వివరాలతో పాటు పశు వైద్యశాల పరిధిలో నల్ల, తెల్లజాతి పశువులకు ముందస్తుకు వ్యాధి నిరోధక టీకాలు, గాలి కుంటి వ్యాధుల నివారణకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృషి కళ్యాణ్ అభియాన్ పథకంలో భాగంగా అన్ని రకాల పశువులకు ఉచితంగా ఎ ద సూదు లను వేయాలని సూచించారు. పశు వైద్య సేవలలో రైతులకు ఎలాంటి అసౌకర్యంగా కలగ కుండా అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ పర్యవేక్షకులు కే. గీత, ఎండి జాన్ మహమ్మద్, మండల



పరిషత్ విద్యాధికారి చందూరి నాగేంద్ర, అంజనపల్లి పశువైద్యాధికారి డాక్టర్ సంకల మద్ధి శశికళ , కాసు సహాయకులుఎల్. రాం కోటి, ఎండి అసీం హుస్సేన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో ఆవు మృతి

*. త్రిపురారం.ప్రభాతవార్త:*



మండలంలోని కంప సాగర్ గ్రామానికి చెందిన రౌతు వెంకటేశ్వర్లు కు చెందిన పాడి ఆవు విద్యుత్ షాక్ తో మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మేత కోసం వెళ్ళిన పాడి ఆవు గ్రామానికి చెందిన నంద్యాల అంజిరెడ్డి ఇంటి వద్ద గల సింగిల్ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్ వైరు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. సుమారు 70 వేల రూపాయల విలువ గల పాడి ఆవు మృతి చెందడంతో బాధితుడిని ప్రభుత్వ ఆదుకోవాలని గ్రామానికి చెందిన పలువురు కోరుతున్నారు.

## విద్యుత్ఘాతంతో పాడిగేదెలు మృతి

*ములకలపల్లి, జూన్ 26 ప్రభాతవార్త*



:మేతకు వెళ్ళిన పాడి గేదెలకు విద్యుత్ షాక్ తగలడంతో మృతి చెందిన సం ఘటన మండల పరిధిలోని సీతాయి 'గూడెం పంచాయతీ కొమ్ముగూడెం లో గురువారం చోటుచేసుకుంది.

## మున్సిపాలిటీ అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తా.

*మిర్యాలగూడ, జూన్ 27 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మున్సిపల్ నూతన కమిషనర్ గా జి. శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా ఇక్కడ పనిచేసిన ఎండి యూసుఫ్ హైదరాబాద్ కు వెళ్లగా, జిహెచ్ఎంసిలో పనిచేస్తున్న శ్రీనివాస్ బదిలీపై మిర్యాలగూడ కు వచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ కు సిబ్బంది సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అందరి సహకారంతో నిరంతరం కృషి చేస్తానన్నారు.

# వ్యక్తిగతంగ బీసీలపై కుట్రలు తగవు

*వేములపల్లి ,జూన్ 27ప్రభాత వా*

గ్రామాలలో రాజకియంగ ఎదుగుతున్న బీసీలను చూడలేక రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని తెలియపరచడంతో కొంతమంది అగ్రకులాలకు చెందినవారు బీసీ కులాలపై పనిగట్టుకుని కుట్రలు చేస్తున్నారని వేములపల్లి నాయి బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు నాగవెల్లి మధు ఆరోపించారు దానికి ఉదాహరణ మొల్కపట్నం గ్రామంలో జరిగినటువంటి సంఘటన అని అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం మొల్కపట్నం గ్రామస్తుడైనటువంటి పేరెల్లి నాగేష్, గ్రామంలోని స్థానిక మహిళకు వ్యక్తిగతంగ చిన్నపాటి తగువ జరిగితే దానిని కొంతమంది అగ్రకులాలకు చెందిన వారు రాజకియంగ నాగేష్ ఎదుగుదలను చూడలేక వేరే విధంగా చిత్రీకరించి కొన్ని పేపర్లలో వార్త రాపీయడం జరిగిందని అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇలాంటి నిరాధారణ ఆరోపణలు చేసి రాజకీయంగా ఎదగకుండా చేయాలని చూస్తే బీసీ సమాజమంతా ఒకటైతామని అన్నారు ఈ కార్యక్రమంలో నాగవెల్లి నగేష్, శంకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# మిర్యాలగూడ వార్త

## ఎగ్గాజాన్ మృతి సిపిఐ పార్టీకి తీరనిలోటు

*మిర్యాలగూడ, జూన్ 27 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని రాంనగర్‌కు చెందిన సిపిఐ పార్టీ సభ్యులు ఎస్‌కె ఎగ్గాజాన్ మృతి సిపిఐ పార్టీకితీరనిలోటని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఎస్‌కె ఎగ్గాజాన్ అనారోగ్యంతోమృతి చెందగా అయన పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం కుటుంబసభ్యులకు సంతాపాన్ని వ్యక్తం చేశారు. అయన వెంట ఎఐటియూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్, వేములపల్లిమండల కార్యదర్శి జిల్లా యాదగిరి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లంపట్ల వెంకన్న,ఎస్‌కె రహీం, ఎస్‌కె పాషాలున్నారు.

## నారాయణ పాఠశాలలో పుస్తకాలు సీజ్

### మండల విద్యాధికారి బాలునాయక్

*మిర్యాలగూడ, జూన్ 27 ప్రభాతవార్త*



పుస్తకాలు, బ్యాగ్, టైలు విక్రయిస్తున్న నారాయణ పాఠశాలను శుక్రవారం మిర్యాలగూడ మండల విద్యాధికారిబాలునాయక్ సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నారాయణ హైస్కూల్ నిర్వాహకులు విద్యార్థులకుపుస్తకాలు అమ్ముతున్నారని విద్యార్థి సంఘాల ఫిర్యాదు మేరకు పాఠశాలను సందర్శించి పుస్తకాలు, టై, బెల్ట్, ఐడికార్డ్‌గుర్తించి గదిని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారికి సమర్పించనున్నట్లు తెలిపారు.

## దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ, జూన్ 27 ప్రభాతవార్త*

వచ్చే నెల 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలనిసిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి కోరారు. శుక్రవారంమధ్యాహ్నం భోజనం కార్మికులు ఎంఇఓ బాలునాయక్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్మికులను బానిసత్వం చేసే కొత్త లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, మధ్యాహ్న భోజనం కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలన్నారు. మధ్యాహ్న భోజనం నిర్వహణ స్వచ్చంద సంస్థలకు ఇవ్వకూడదని, కార్మికులపై అధికారుల, రాజకీయ నాయకులవత్తిడిలను తగ్గించాలన్నారు. కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ వర్తింపజేయాలని, వంట గదులు, వంట పాత్రలుప్రభుత్వం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు మంగ, సైదమ్మ, పద్మ, సుక్కమ్మ,పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం



మఠంపల్లి. జూన్ 27 ప్రభాతవార్త:
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నృసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నృసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు కౌలు రైతులతో సమావేశం

.హుజూర్ నగర్ రూరల్ ,జూన్27 ,ప్రభాతవార్త
మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోనిశ్రీ ఆది వరహ లక్ష్మీ నృసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం సంబంధించిన వ్యవసాయ భూములు కౌలు చేసుకుంటున్న కౌలు రైతులతో శనివారం సమావేశం ఏర్పాటు చేసినట్లు దేవాలకార్యనిర్వహణాధికారి ఎంపీ లక్ష్మణ రావు శుక్రవారం ఒ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేవాలయ వ్యవసాయ భూములు కౌవులు చేసుకునే రైతులు ఎకరాకు సంవత్సరానికి రూ.4 వేలు చెల్లిస్తున్నారని, ఈ కౌవులు పెంచే విషయమై రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి సహాయ కమిషనర్ దేవాలయ ధర్మాదాయ శాఖ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధికారి, హుజూర్ నగర్ రెవిన్యూ డివిజన్ అధికారి,తాహసిల్దార్ లు హాజరవుతున్నట్లు తెలిపారు. కావున కౌలు రైతులు శనివారం ఉదయం 11 గంటలకు దేవాలయంలో జరిగే సమావేశానికి హాజరు కావాలని కోరారు.

## బూరుగడ్డ దేవాలయంలో ఘనంగా గోపూజ



హుజూర్ నగర్ రూరల్ ,జూన్ 27, ప్రభాతవార్త
హుజూర్ నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేం చేసి ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీ నృసింహ వేణుగోపాలస్వామి దివ్య క్షేత్రములో గోపూజ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మూల విరాట్లులకు ప్రాతఃకాల పూజ, అర్చనలు, అభిషేకాల అనంతరం గోపూజ ను శాస్త్రోక్తం గా అర్చకులు నిర్వహించారు

గోపూజ కు సహకరించిన భక్తులు ములుగు భాస్కర్, వీణా దంపతులు, గింజల నరేందర్ రెడ్డి, వాసంతి దంపతులు, మంత్రి ప్రగడ గిరిజ కుమారి విశ్వామిత్ర,కుమ్మరి కుంట్ల వెంకట్ నారాయణ లక్ష్మీ దంపతులు, కేసరి దేవేంద్ర చారి, కరుణ దంపతులు,జూలకంటి ఉపేందర్ మమతా దంపతులు, సాయి శ్రీనివాస్ , మంచాల శ్రీధర్ కవిత దంపతులు పాల్గొన్నారు.పూజలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసారు.

ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్, మేరీగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, ఆలయఅర్చకులు హరీష్ కుమారాచార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, జూలకంటి ఉపేందర్, సురభి సైదులు, సత్యనారాయణ, ప్రవీణ్ కుమార్, వీరస్వామి, సతీష్, అనసూర్యమ్మ, లక్ష్మమ్మ, శాంతమ్మ, అరుణ, కావేరి, ఆలయ సిబ్బంది, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కాటమయ్య రక్షణ కవచ కిట్లు అందజేత



హుజూర్ నగర్ టౌన్, జూన్ 27, ప్రభాత వార్త :
తెలంగాణ రాష్ట్రం గౌడ గీత కార్మికు లకు కాటమయ్య రక్షణ కవచం (సేఫ్టీ కిట్స్ ) ను శుక్రవారం ఎక్సైజ్ పోలీస్ కార్యాలయంలో గీత కార్మికుల కు జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మణ్ నాయక్, సిఐ జి నాగార్జున రెడ్డి, గౌడ సొసైటీ అధ్యక్షుడు వల్లపుదాసు కృష్ణ గౌడ్ లు అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సొసైటీ అధ్యక్షుడు వల్లపుదాసు కృష్ణ గౌడ్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో నియో జక వర్గంలోని గౌడ సోదరులకు వృత్తి పరంగా ఉపయోగపడటం తో పాటు ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుంచి జారీ పోయి ప్రాణాపాయ ప్రమాదం జరగకుండా కాపాడే విధంగా రూపొందించబడిన కాటమయ్య రక్షణ కవచం కిట్స్ అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ ఎస్ ఐ జగన్ మోహనరెడ్డి, సిబ్బంది గోపిరెడ్డి నాగరాజు,గీత కార్మి కులు వల్లపుదాసు శ్రీను, కారింగుల పాండు, చెన్నగాని సైదులు, ఐల అంజ య్య, ఐల సత్యనారాయణ, ఐల నర్స య్య, దొంతగాని వెంకటేష్, ఇతర గీత కార్మికులు పాల్గొన్నారు

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి



మఠంపల్లి జూన్ 27 ప్రభాతవార్త.
రాష్ట్రంలో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ గిరిజన, ఇతర పేదలు బీడు భూములను సాగు చేసుకుని జీవిస్తున్నారని, వారందరికీ పట్టాలు ఇవ్వాలి అన్నారు. మండలంలో 540 సర్వే నెంబర్ లో భూమి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలి ఇవ్వాలనిడిమాండ్ చేశారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు గడుస్తున్న ప్రతిఏటా కోటి మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ఆచరణ లోఅమలు చేయలేదన్నారు. నిత్యవసర వస్తువు ధరలు రోజురోజుకి పెంచుతూ పేదలపై భారం మోపుతున్నారు అన్నారు. మతవిద్వేషాలు సృష్టిస్తున్నారని,దేశ ప్రజలను చీల్చే పద్ధతిలో పరిపాలనకొనసాగుతుందని,పేదల దోచి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారన్నారు ఆరు గ్యారెంటీ ల పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాలయాపన చేస్తుందన్నారు.దేశంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు నిరంతరం ప్రజల సమస్యలు తీసుకొని క్షేత్రస్థాయిలో పనిచేయాలని కార్యకర్తలు అందుకు సమాయత్తం కావాలన్నారు. మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు,జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్,పల్లె వెంకటరెడ్డి, వట్టేపు సైదులు, దగ్గు బ్రహ్మం,పోసనబోయిన హుస్సేన్,శీలం శ్రీను, శాగంరెడ్డి జగన్మోహన్ రెడ్డి,రామనారామ్మ, శంభయ్య,రాము పాల్గొన్నారు.

## ఘనంగా హెలెన్ కెల్లర్ జయంతి వేడుకలు.

మఠంపల్లి. జూన్ 27 ప్రభాతవార్త.
ప్రఖ్యాత దివ్యాంగురాలు, అపర మేధావి హెలెన్ కెల్లర్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమెచిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పలువురు మాట్లాడుతూ కెల్లర్ పుట్టుకతో వికలాంగురాలైనప్పటికీ ఆమెకి ఉన్న ప్రతిభతో అత్యున్నత శిఖరాలను అధిరోహించిన గొప్ప మనిషి అని ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో జోసఫ్ జానీ భాష, పోతబత్తిని శ్రీనివాస్ ప్రభుదాస్ సిహెచ్ కోటయ్య గోపాల్ తదితరులు పాల్గొన్నారు




## మలేరియా డెంగ్యూ నివారణ పై అవగాహన



నేరేడుచర్ల జూన్ 27 ప్రభాతవార్త
నేరేడుచర్ల మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 26వ రోజు శుక్రవారం డెంగ్యూ మలేరియా నివారణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు, ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు,మురుగు కాల్వలు పూడికలు తీసి, దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రేయింగ్ చేశారు, పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘం. వీధి వ్యాపారులకు సిజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు, 2వ వార్డు లో నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను. పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి , కార్యాలయ అధికారు లు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘం సభ్యులు వార్డు ప్రజలు పాల్గొన్నారు

## 9న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు సహకరించాలి

హుజూర్ నగర్ టౌన్, జూన్ 27, ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే సార్వ త్రిక సమ్మెకు ప్రభుత్వ అధికారులు, పారిశ్రామిక సంస్థల యజమానులు సహకరించాలని సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శీను పిలుపు ని చ్చారు. శుక్రవారం హుజూర్ నగర్ ఐసీడీఎస్ సీనియర్ అసిస్టెంట్ రవి కి జూలై 9న నిర్వహించే సమ్మె నోటీసు లు సీఐటీయు నాయకులు, అనుబం ధ అంగన్వాడీ యూనియన్ టీచర్ల తో కలిసి అందించారు. ఈ సందర్భంగా శీలం శ్రీను మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను బలహీన పరచడం కోసమే పీఎం శ్రీ పథకాన్ని తీసుకువచ్చారని ఐసిడిఎస్ కు వస్తున్న నిధులను దారి మళ్లించి పీఎం శ్రీ కి ఖర్చు చేస్తున్నార న్నారు. జీవోనెంబర్ 14 ను వెంటనే రద్దు చేయాలని డి మాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాల కృషి ఫలితమే దేశంలో చిన్నారులకు బాలింతలకు పౌష్టికాహార లోపం సమస్య పరిష్కా రం అయిందన్నారు. అంగన్వాడి కేంద్రాలు బలహీన పరచడం వలన బడుగు పేద బడుగు బలహీన వర్గాల కు తీవ్రమైన అన్యాయం జరిగే ప్రమా దం ఉందన్నారు. జిల్లాలో ఖాళీ గా ఉన్న టీచర్స్, హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయడం తోపాటు అంగ న్వాడీల కు సొంత భవనాలు నిర్మించా లన్నారు. భారతదేశం లో ఉన్న కార్మిక సంఘాలన్నీ జులై 9 న జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్స్ యూనియన్ నాయకురాళ్లు సంతోషి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడిన 23 వాహనాల వేలం

హుజూర్ నగర్ టౌన్, జూన్ 27, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు సారా, బెల్లం ఇతర అక్రమ రవాణా కేసుల లో సీజ్ చేయ బడిన 23 వాహనాల ను శుక్రవారం హుజూర్ నగర్ ఎక్సై జ్ స్టేషన్ లో జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.లక్ష్మా నాయక్ ఆధ్వర్యం లో వేలం నిర్వహించా రు. ఈ వాహనాల వేలం లో ప్రభు త్వం నిర్ణయించిన రూ 1.82 లక్షలు కాగా జిఎస్టితో కలుపుకుని రూ 33.6లక్షలు ప్రభుత్వానికి చలానా రూపం లో ఆదాయం వచ్చిందని ఎక్సై జ్ సీఐ జి నాగార్జునరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జగన్మోహన్ రెడ్డి, ఇతర ఎక్సైజ్ సిబ్బంది వేలం పాటదారులు పాల్గొన్నారు.

# మట్టి దందా ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే

### రెండు కోట్ల వ్యాపారం పై విచారణ చేయాలి. ఆలస్యం అన్యాయం చేస్తే ఉద్యమం తీవ్రతరం చేస్తాం: గొంగిడి





*రాజాపేట, జూన్ 27 ప్రభాతవార్త*

చల్లూరు అక్రమ మట్టి రవాణా విషయంలో పూర్తి వాహనాలను అదుపులోకి తీసుకొని బాధ్యులపై కేసులు నమోదు చేయాలని మట్టి రికవరీ చేయాలని రెండు కోట్ల రూపాయల నల్ల మట్టి దందాపై వెంటనే చర్యలు తీసుకోవాలని,ఆలేరు ఎమ్మెల్యేకు భూ కబ్జా, భూదందా ఐలయ్య అని విమర్శకు గురవుతున్నాడని ఇప్పుడు మట్టి తోడే అయిలయ్య అనే కొత్త ఆరోపణ సంపాదించాడని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్,మాజీ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం రాజపేట మండలం చల్లూరు గ్రామంలో 179 సర్వే నెంబర్ లోని మల్లవోని చెరువు లో మట్టి తరలింపు వద్ద నిరసన తెలిపారు. ఎనిమిది రోజులుగా 60 టిప్పర్లతో రెండు హిటాచిలతో చెరువులో నల్ల మట్టిని తరలిస్తున్నారని రెండు కోట్ల రూపాయల అక్రమ వ్యాపారం చేసినట్లు ఆరోపించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ వ్యాపారానికి ఎమ్మెల్యే సహకరిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే సోదరుడు కు సంబంధించిన, స్థానిక కాంగ్రెస్ పార్టీ నేత కలిసి అక్రమ వ్యాపారం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కొన్ని టిప్పర్లను తప్పించారని వెంటనే అన్ని టిప్పర్ల పై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ చెరువులను కాపాడితే కాంగ్రెస్ పాలనలో చెరువులను చరబడుతున్నారని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి 60 టిప్పర్లు, రెండు హిటాచిలపై కేసులు నమోదు చేయాలని అక్రమ వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. స్థానిక అధికారులు ఇంత జరుగుతున్న కేసులు నమోదు చేశారా? ఎమ్మెల్యే కు భయపడి, ఎమ్మెల్యే ఆదేశాలతో వ్యాపారానికి సహకరిస్తున్నారా? అని ప్రశ్నించారు. కేసుల విరాలను పత్రికా ముఖంగా తెలుపాలని డిమాండ్ చేశారు. చెరువులను కాపాడుతున్నామని హైడ్రాతో అయోమయానికి గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చెరువులో మట్టి వ్యాపారం చేయడం సమంజసం కాదన్నారు. మట్టి మాఫియా పై రాష్ట్రవ్యాప్త ఆందోళన చేయనున్నట్లు ఆయన హెచ్చరించారు. మట్టి వ్యాపారంపై భువనగిరి ఎంపీ, స్థానిక ఎమ్మెల్యే ఖండించాలని చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో త్వరలో మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు జగదీశ్వర్ రెడ్డి లతో పెద్ద ఎత్తున నిరసన తెలియజేయునన్నట్లు మహేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా మట్టి తరలించిన ప్రదేశంలో బైటాయించి నిరసన తెలియజేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టిప్పర్ల వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ నాయకత్వంలో జరిగింది. జలసాధన సమితి కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్, సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్,, గుంటి కృష్ణ, మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, సామల రమేష్,గుంటి కృష్ణ,మాటూరి రాజయ్య, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్,యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కర్ర వెంకటయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, ఉచి0తల రాజు , బండపల్లి రఘు, మంత్రాల సుమన్, ఎమ్మ భాస్కర్,నాగర్తి గోపి, మహేందర్, నరేందర్, వెంకటేశం,గంధమల్ల సురేష్ రాములు నాయక్ బూర్గు నర్సి రెడ్డి పాపట్ల నరహరి బాలకృష్ణ, సామల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలి

*తుర్కపల్లి, జూన్ 27 ప్రభాతవార్త*

స్తాగు చేయడానికి అనుకూలమైన యోగ్యమైన భూములు గల పట్టాదారు రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని, నిరక్ష ్యం వహించిన వ్యవసాయ అధికారులపై చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా సీనియర్ నాయకుడు కందుకూరి చిన్న చలమయ్య అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తుర్కపల్లి మండలంలోని కొన్ని గ్రామాల్లో కొంతమంది రైతులకి వానాకాలం రైతు భరోసా డబ్బులు వేసినారని, అందులో కొంతమంది అర్హత గల వ్యవసాయానికి సాగు చేయడానికి యోగ్యమైన భూములు గల రైతులకు రైతు భరోసా ఇవ్వలేదని అన్నారు. వెంటనే సాగు చేయడానికి యోగ్యమైన భూములపై విచారణ జరిపి వెంటనే రైతు భరోసా నిధులను వేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతానికి వానాకాలం వచ్చింది కాబట్టి రైతులను ఆదుకోవడానికి రైతు భరోసా డబ్బులను వేయాలని అన్నారు. ప్రభుత్వ వ్యవసాయ అధికారుల నిరక్ష ్యం వలన అర్హత గల రైతులకు రైతు బ. ్ంో సా రా లే ద ని, ఎ ం ట న విచారణ జరిపి వ ం డ ల వ్య వ సా య ం అధి కా రు ల పై చ ం ్య ల ం



తీసుకోవాలని అన్నారు. మండల వ్యవసాయ అధికారులను రైతులు రైతు భరోసా రాలేదని అడిగితే పూర్తి డేటా ప్రభుత్వానికి పంపినామని, మాకు సంబంధం లేదని నిరక్ష ్యంగా సమాధానం చెబుతున్నారని అన్నారు

# జోలికి రావద్దు.... దళిత రైతులు

*రాజాపేట జూన్ 27 ప్రభాతవార్త*

రాజకీయ దురుద్దేశంతో బిఆర్ఎస్ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, మా జోలికి రావద్దు అని చల్లూరు మల్లవని చెరువు పట్టా భూ ముల దళిత కుటుంబాల రైతులు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. చెరువులో వంద కుటుంబాల పట్టాదారులు ఉన్నారని మట్టి తిలగించి అందులో జీవనోపాధి కొరకు చేపల చెరువుగా మార్చి, బోరు వేసుకునేందుకు మట్టిని పెద్దల సమక్షంలో తరలించేందుకు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. మా జీవనోపాధిని దెబ్బతీయొద్దని రాజకీయ కారణాలతో ఎమ్మెల్యే, ఎమ్మెల్యే అన్న, స్థానిక కాంగ్రెస్ నేతలకు ఈ మట్టితో ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.



# కురుమ సంఘ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

*మోటకొండూర్ జూన్ 27 ప్రభాత వార్త*

తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతంగా పూర్తి చేయాలని కురుమ సంఘం మండల అధ్యక్షులు రేగు చంద్రశేఖర్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో మండల వ్యాప్తంగా ఉన్న కురుమలు సభ్యత్వం తీసుకొని రాష్ట్ర కురుమ సంఘం లో భాగస్తులు అవుతూ కురుమ సంఘం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుమలు ఐక్యంగా ఉండి మెజారిటీ స్థానాలు కైవసం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు బాల్ద సిద్ధులు, కురుమ సంఘం నాయకులు మల్ల వెంకటేష్, భూమండ్ల పరశురాములు, భూమండ్ల బంగారి, రేగు బాలరాజు,ఆలేటి శివకుమార్, ఆలేటి మధు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట వార్త



## పాల సంఘం చైర్మన్ గా సత్యనారాయణ రెడ్డి



*ఆలేరు జూన్ 27 ప్రభాతవార్త*

ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామ మదర్ డైరీ పాల సంఘము చైర్మన్ గా తీపిరెడ్డి సత్యనారాయణ రెడ్డి రెండవ సారి ఏకగ్రీవ ఎన్నికయారు. డైరెక్టర్ లు కర్రే సత్తయ్య ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పాల సంఘం సభ్యులు ఘనంగా శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ నా ఎన్నికలకు సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ,మదర్ డైరీ పాల సంఘం కు అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజి చైర్మన్ బర్మ మధు, కుళ్ళ సాయిలు, సంగి మైసయ్య, వట్టిపల్లి శ్రీనివాస్, కుళ్ళ సిద్దులు, జహంగీర్,దొంతుల సరేష్, కమ్మంపల్లి సురేష్,రాజు, ప్రవీణ్,క్రాంతి,గజరాజు సంపత్, తదితరులు పాల్గొన్నారు

## పిఎసిఎస్ మహాజన సర్వసభ్య సమావేశం



*ఆలేరు జూన్ 27 ప్రభాతవార్త*

మండల కేంద్రం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యర్యంలో మహాజన సర్వసభ సమావేశం పి ఏ సీ ఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం అధ్యక్షతన నిర్వహించరు. సీ ఈ ఓ వెంకట్ రెడ్డి రైతులకు పలు సంఘం అభివృద్ధి పనులు, తీర్మాన లు, పొదుపు, అప్పు, మిగులు బడ్జెట్ వివరాలను చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.గత ప్రభుత్వం పాలకవర్గంలో 2 కోట్ల 70 లక్షల రూపాయలు క్రాప్ లోన్ అందజేశారని, 60 లక్షలు ఎల్ టీ లోను లు అందజేశారని, మా 5 సంవత్సరాలు మా పాలకవర్గం సహాయంతో 23 కోట్ల రూపాయల తో క్రాఫ్ లో, దీర్ఘ కాలిక రుణాలను రైతులకు అందజేసిన ఘనత మా పాలకవర్గానిదే అని ప్రశంసించారు. లక్ష రూపాయలు మిగులు బడ్జెట్ తో అప్ప చెప్పారని,మా హయాంలో ఒక కోటి 23 లక్షల రూపాయలు సహకార సంఘం ఖాతాలో నిధులు ఉన్నాయని తెలిపారు. సహకార సంఘం లో రైతుల కు యూరియా, ఎరువులు, సరిపడా విత్తనాలు అందులో అందుబాటులో ఉంటారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో పి ఏ సీ ఎస్ డైరెక్టర్ గవ్వల నర్సింహులు, అరె మల్లేశం, కుళ్ళ సిద్దులు, బిసా కృష్ణం రాజు, మారుపల్లి బిక్షపతి, రైతులు చెక్క వెంకటేష్, దుపటి వెంకటేష్, వస్పరి బాలయ్య, సిబ్బంది మధు, ప్రభాకర్, సంజయ్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## టీజేయు మండల అధ్యక్షుడిగా సిద్దులు

*ఆలేరు జూన్ 27 ప్రభాతవార్త*



తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆలేరు మండల అధ్యక్షుడిగా కూళ్ల సిద్దులు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యలపై టిజెయు పక్షాన నిరంతరం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు వంగరి శివకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్ నబీల్, తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసు లో ప్రధాన నిందితుల బైండోవర్ పూచీకత్తు నగదు జప్తు చేసిన నూతనకల్ పోలీసులు

సూర్యాపేట జూన్ 28 ప్రభాతవార్త:

అలవాటుగా నేరాలకు పాల్పడే వారిని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిని, శాంతి భద్రతలకు విభాగతం కలిగించే వారిని, సస్పెక్ట్ షీటర్స్ ను, రౌడి సీటర్స్ నుసమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వారిని మళ్లీ నేరాలు చేయకుండా ఉండాలనే సదుద్దేశంతో, వారు సత్ప్రవర్తనగా ఉండడానికి గాను మండల మెజిస్ట్రేట్ వద్ద 6 నెలలు లేదా సంవత్సర కాలానికి పూచికత్తుతో బ్నైడోవర్ చేయబడం జరుగుతుంది అని, పౌరుల సత్ప్రవర్తన కోసం పోలీస్ శాఖ బైండోవర్ అనే నిబంధనను అమలు చేస్తుంది అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపినారు. ఈ నిబంధనను ఎవరైనా ఉల్లంఘించి బైండోవర్ కాల పరిమితిలో ఉండి మళ్లీ నేరానికి పాల్పడినట్లయితే అలాంటి వారు బైండోవర్ సమయంలో ఎంత మొత్తానికి పూచికత్తులు చేయబడుతారో ఆ డబ్బును మండల మెజిస్ట్రేట్ ఎంఎల్ యం ర్ ఓ ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వ ఖాతా నందు జమ చేయడం జరుగుతుంది అన్నారు.గత మార్చి నెలలో మిర్యాల గ్రామంలో జరిగిన హత్య కేసులో ప్రధాన నిందితులైన ఏ 1 కనకటి వెంకన్న . వెంకటేశ్వర్లు, తి2 కనకటి శ్రావణ్ వీరిద్దరూ ఈ హత్య జరగడానికి ముందు గ్రామంలో ఉన్న తగాదాల విషయమై 9 నెలల క్రితం 1 సంవత్సర కాలానికి నూతనకల్ ఎమ్మార్వో వద్ద బైండోవర్ చేయడం జరిగినది. వీరు ఇద్దరూ బైండోవర్ కాలపరిమితి ఉండగానే హత్యా నేరానికి పాల్పడ్డారు, బైండోవర్ నిబంధనల ప్రకారం వీరు ఒక్కొక్కరు రూ. 1 లక్ష రూపాయలకు పూచికత్తులు ఉన్నారు, ఈ నిబంధనల ప్రకారం ఎమ్మార్వో గారి ఉత్తర్వుల మేరకు ఈరోజు ఇద్దరు నిందితులచే ప్రభుత్వ ఖాతా నందు ఒక్కొక్కరికి రూ.1 లక్ష రూపాయలు చొప్పున జమ చేయించడం జరిగినది అని ఎస్పీగారు తెలిపినారు. ఈ ఇద్దరు హత్య కేసులో ప్రధాన నిందితులు ప్రస్తుతం పీడి యాక్ట్ నమోదు చేయబడి సెంట్రల్ జైల్లో శిక్షను అనుభవిస్తున్నారు. బైండోవర్ నిబంధన ఉల్లంఘించేది ఎంతటి వారైనా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బైండోవర్ నగదును జప్తు చేస్తామని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు.




## నేడు సంత వేలంపాట


తుంగతుర్తి. జూన్ 27. ప్రభాతవార్త.

త్తుంగతుర్తి లో ప్రతి సోమవారం నిర్వహించే సంతకు నేడు వేలంపాట నిర్వహించనున్నట్లు తహశీల్దార్ దయానందం శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవేలంలో పాల్గొనదల్చినవారు రూ.1లక్ష డీడీ రూపంలో గానీ నగదు రూపంలో డిపాజిట్ గా చెల్లించి పాల్గొనాలని, ఈనెల 28న గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు వేలంపాట నిర్వహించనున్నట్లు తెలిపారు.

# సూర్యాపేట లైన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

సూర్యాపేట టౌన్, జూన్ 27, ప్రభాతవార్త:

లయన్స్ క్లబ్ లు తమ సేవలను విస్తరించాలని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సూర్యాపేట లయన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా పేద విద్యార్థులకు సహాయం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని వాటి అభివృద్ధికి సహాయం చేయాలని అన్నారు. సూర్యాపేట లయన్స్ క్లబ్ నందు సభ్యుల సంఖ్యను పెంచుకోవాలని అన్నారు. లయన్స్ క్లబ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పుడు సభ్యులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడ పాల్గొంటె కార్యక్రమం విజయవంతం అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో లయన్ దారా క్రృష్ణారావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సంస్థలు ప్రపంచవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని, సూర్యాపేట లో లయన్స్ కంటి ఆసుపత్రి ద్వారా తక్కువ ధరలో కంటి ఆపరేషన్ లు నిర్వహిస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిందని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా లో గత యాభై సంవత్సరాల నుండి లయన్స్ క్లబ్ లు తమ సేవలను అందిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ సూర్యాపేట నూతన అధ్యక్షులుగా మిర్యాల సుధాకర్, కార్యదర్శి గా గుండా లక్ష్మయ్య, కోశాధికారి గా పాశం అనంతరావు , వైస్ ప్రెసిడెంట్ లుగా ఈగ దయాకర్ గుప్త, యర్రంశెట్టి ఉపేందర్, జాయింట్



సెక్రటరీ గా చెరకు కృష్ణ గౌడ్ జెడ్ సి గా కె. లక్ష్మారెడ్డి, ఐ డొనేషన్ కమిటీ సభ్యులు గా వెంపటి శబరినాథ్, మీలా వంశిలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ మాజి ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, చిలుకూరి రామకృష్ణ, గట్టుపల్లి అశోక్ రెడ్డి, గుడిపూడి వెంకటేశ్వర రావు, కొండపల్లి రేణుక, కొండపల్లి లక్ష్మారెడ్డి, వుప్పల రాజేంద్రప్రసాద్, రాచర్ల కమలాకర్, బండారు రాజా, పటేల్ నరసింహ రెడ్డి, పెండెం చంద్రశేఖర్, నూకల వెంకటరెడ్డి, తోట శ్యామ్, యామా రామ్మూర్తి, మర్రు హనుమంతరావు, మిర్యాల రామ్మూర్తి, మిర్యాల వెంకటేశ్వర్లు, బిక్కుమల్ల క్రష్ణ , ఇరిగి కోటేశ్వరి,ప్రమీల తదితరులు పాల్గొన్నారు. లయన్ కట్టాఎల్లారెడ్డి, గుండా రమేష్, గుడుగుంట్ల విద్యాసాగర్ యామా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు..

## రుణాలు సకాలంలో చెల్లించాలి

నూతనకల్.. జూన్ 27 ప్రభాతవార్త.



.బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన సమ భావన సంఘాల సభ్యులు రుణాలను సకాలంలో చెల్లించి ప్రభుత్వం ఇచ్చే వడ్డీ రాయితీ పొందాలని సెల్ఫ్ మేనేజర్ భీమయ్య కోరారు శుక్రవారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో జరిగిన శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు సంఘాల సభ్యులు ప్రతినెల సక్రమంగా సమావేశాలు నిర్వహించి అప్పుల చెల్లింపులను సకాలంలో చెల్లించాలని సభ్యులకు సూచించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ సురేష్ డిపిఎమ్ లు లక్షీ ్మనారాయణ ఆంజనేయులు ఏపీఎం రమణాకర్ ఎంఎస్ అధ్యక్షురాలు పాల్వాయి సరిత సీసీలు వివో ఏ లు తదితరులు పాల్గొన్నారు

## ఆకస్మిక తనిఖీ జాయింట్ కలెక్టర్ రాంబాబు

నూతనకల్.. జూన్ 27 ప్రభాతవార్త.



భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి లో భాగంగా గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూర్యాపేట అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు కోరారు శుక్రవారం మండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామంలో నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి పరిశీలనను ఆకస్మికంగా తనకి నిర్వహించి రైతులతో మాట్లాడారు రెవిన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను విచారణను పారదర్శకంగా నిర్వహించి ఆగస్టు 14 వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు నాయక్ తహసిల్దార్ వంశీరాజ్ ఆర్ఐ సర్వే సిబ్బంది రైతులు ఉన్నారు

## ఘనంగా సీతారామచంద్ర స్వామి వారి మాస కళ్యాణం



సూర్యాపేట టౌన్, జూన్ 27, ప్రభాతవార్త

:జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలో శుక్రవారం సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పంచామృత అభిషేకంతో పాటు మాస కళ్యాణంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, మందిర ప్రధాన అర్చకులు ధరూరీ సింగరాచార్యులు మాట్లాడుతూ పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రతి నెల స్వామి వారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకంతో పాటు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిర కార్యదర్శి నకిరికంటి నాగరాజు, కోశాధికారి సోమా అశోక్, ఈగ వెంకటేశ్వర్లు, సోమ సుమన్, చంద్రశేఖర్, శంకర్, నాగేశ్వరరావు, రామ్మూర్తి, విద్యాసాగర్, ధరూరి రాఘవాచార్యులు,ఫణి కుమార్ ఆచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## స్నేహితురాలికి పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం

మోతె..జూన్ 27 ప్రభాత వార్త..



స్నేహితురాలు ఆపదలో ఉందని తెలుసుకున్న బాల్యమిత్రులు భరోసా కల్పించారు. మునగాల మండలం నరసింహులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు గడ్డం సంధ్య విద్యనభ్యసించారు. గుండె, ఊపిరితిత్తుల సమస్యతో అనారోగ్యం పాలై చికిత్స పొందుతున్నారు. అప్పుడు ఆమెతో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు విషయం తెలుసుకొని రూ. 41 వేలను జమ చేశారు. శుక్రవారం మండలంలోని నామవరం గ్రామంలో వారి నివాసానికి వెళ్లి నగదును ఆమెకు అందజేశారు. ఆరోగ్యం కుదుటపడాలని దేవుడిని ప్రార్థించారు. స్నేహితులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడమే నిజమైన స్నేహమని వారు అభిప్రాయపడ్డారు. ధైర్యంగా ఉండాలని, మేమున్నామనే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎస్ కె. నాగుల్ మీరా,సతీష్ ,లక్షీ ్మనారాయణ , వీరబాబు ,మధుసూదన్, రఫీ , ఉప్పల చారి, సరిత, నాగమణి, ఉపేంద్ర ,స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

నూతనకల్.. జూన్ 27 ప్రభాతవార్త.

.రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తాసిల్దార్ శ్రీనివాసరావు హెచ్చరించారు శుక్రవారం మండల కేంద్రంలోని రేషన్ దుకాణాలను ఆకస్మికంగా తనకి నిర్వహించి మాట్లాడుతూ రేషన్ డీలర్లు సమయపాలన పాటించి స్టాక్ రిజిస్టర్ ను సక్రమంగా నమోదు చేయాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం అధ్యక్షుడు కాసో శంకర్ మారగాని మారయ్య తదితరులున్నారు



# రాచకొండలో రిజర్వాయర్ ను ఏర్పాటు చేసి కృష్ణా నీటి ని అందించాలి

### సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి

*.సంస్థాన్ నారాయణపురం, జూన్ 27 ప్రభాతవార్తొండి*

లిఫ్ట్ ఇరిగేషన్ లో భాగంగా శివన్నగూడెంలో నిర్మించిన చర్లగూడెం ప్రాజెక్టు నుండి లిఫ్ట్ ద్వారా రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటుచేసి సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు సాగునీరు అందించాలని సిపిఐ జాతీయ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. యాదాద్రిభువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల మహాసభను మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ఈ మహాసభకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ముఖ్య అతిదులుగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్బంగా పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నాడు చంద్రబాబు, నితీష్ కుమార్ బీజేపీ వ్యతిరేక ఫ్రంట్ లో పనిచేశారని కానీ ప్రస్తుతం వారి మద్దతుతోనే బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని అన్నారు. అధికారం కోసం పార్టీలు మారుతున్నారని ఆయన గుర్తుచేశారు.లెఫ్ట్ పార్టీలు కలిసి ఒకే జెండా ఒకే గుర్తుతో ముందుకు పోవాలని అభిప్రాయపడ్డారు. కమ్యూనిస్ట్ లు ఐక్యం ఐతే ప్రజలు అంతా మన వైపు ఉండే అవకాశం ఉందని అన్నారు.ప్రపంచ దేశాలలో కమ్యూనిస్ట్ లే కీలంకంగా ఉన్నారని గుర్తు చేశారు. ప్రజావిశ్వాసం పొందెందుకు కమ్యూనిస్ట్ లు అంత ఏకం కావాలని పిలుపునిచ్చారు.ఆయుధాలు వదిలి నక్సలైట్లు జనంలోకి వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు.వామపక్ష పార్టీల ఐక్యత కోసం నక్సలైట్లు పని చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గానికి సాగునీరు అందించే శివన్నగూడెం ప్రాజెక్టును



పూర్తిచేసి సంస్థాన్ నారాయణపురం చౌటుప్పల్ మండలాలకు కృష్ణ సాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు. అయోధ్య పేరు చెప్పే అధికారంలోకి వచ్చిన బిజెపి చరిత్ర లేని పార్టీ అని విమర్శించారు. మావోయిస్టుల ఏరివేత లక్ష ్యంగా బిజెపి ప్రభుత్వం క్రూరంగా వ్యవహరిస్తుందని చనిపోయిన నక్సలైట్ల శవాలను కూడా కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా రాక్షసంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్నియ్య హామీలను నెరవేర్చే బాధ్యత ఆ ప్రభుత్వంపై ఉందని,ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే టిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పినట్లే ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు.ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, యానాల దామోదర్ రెడ్డి,బొల్లమోని సత్యనారాయణ, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి ఇమ్రాన్,మండల సహాయ కార్యదర్శులు చిలువేరు అంజయ్య, పొట్ట శంకరయ్య, కలకొండ సంజీవ, నాయకులు జగన్, కందుల లింగమ్మ, దేశిడి నరేందర్ రెడ్డి, రుద్ర రాములు, పల్లె మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# సరోజమ్మకు ఆత్మీయ వీడ్కోలు

*చౌటుప్పల్, జూన్ 27 ప్రభాతవార్త*



చౌటుప్పల్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఉపాధ్యాయురాలిగా, ప్రధానోపాధ్యాయురాలిగా సరోజమ్మ విద్యార్థినీలకు అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివని రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, టిఆర్ఈఐఎస్ సెక్రటరీ సిహెచ్.రమణకుమార్, డిప్యూటీ సెక్రటరీ సిహెచ్.ప్రసాద్‌లు అన్నారు. చౌటుప్పల్ బాలికల గురుకుల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా పదవీ విరమణ పొందిన సరోజమ్మకు శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగియున్న ప్రతిభను వెలికి తీయడంలో సరోజనమ్మ నిరంతరం కృషి చేశారన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించేందుకు అటు ఉపాధ్యాయులు, ఇటు విద్యార్థినీలను నిరంతరం ప్రోత్సహించి ఉత్తమ ఫలితాలను సాధించేందుకు పాటుపడ్డారని,ఆమె అందించిన సేవలను ఆదర్శంగా తీసుకుని మరింత ప్రగతి పథంలో నడిపించేలా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎంసి చైర్మన్, పూర్వ విద్యార్థినీలు, కుటుంబ సభ్యులు, సహ ఉద్యోగులు, బోధనేతర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేష్ యాదవ్ మరణం బిజెపికి తీరనిలోటు

*సంస్థాన్‌నారాయణపురం, జూన్ 27 ప్రభాతవార్త*



ఆరట్ల వెంకటేష్ యాదవ్ మరణం బిజెపికి తీరని లోటని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన బిజెపి మండల మాజీ ఉపాధ్యక్షులు ఆరుట్ల వెంకటేశం యాదవ్(43) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. శుక్రవారం గ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో ఆయన పాల్గొని ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన విద్యార్థి దశ నుంచి జాతీయ భావజాలం కలిగిన వ్యక్తిగా చురుకైన కార్యకర్తగా బిజెపికి అందించిన సేవలను ఈ సందర్భంగా ప్రస్తూతించారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామన్నారు. సంతాపం తెలిపిన వారిలో బిజెపి రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి, జిహెచ్ఎంసి కార్పోరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, నవజీవన్‌రెడ్డి, బిజెపి నాయకులు జక్కలి రాజు, బచ్చనగోని దేవేందర్, దాసోజు వెంకటాచారి, గడ్డం స్వామి, వంగరి రఘు, సుర్వి వెంకటేశం, కేసాని యాదయ్య, ఉప్పల రమేష్, దండుగుల నరేష్, సుర్వి రవీందర్, కొత్త మాధవరెడ్డి, సుర్వి ప్రకాష్, బోడ శివ, సుర్వి దయాకర్, బోడ అనిల్, సుర్వి కుమార్ తదితరులున్నారు.

# యాదగిరిగుట్ట బీసీ హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

*భువనగిరి ,జూన్ 27 ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు శుక్రవారం యాదగిరిగుట్ట బిసి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ను అకస్మిక తనిఖీ నిర్వహించారు. హాస్టల్ నిర్వహణలో ఉన్న అనేక లోపాలను గుర్తించి అధికారులు, మున్సిపల్ శాఖను తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.తనిఖీల్లో భాగంగా కలెక్టర్ గారు హాస్టల్ లో ఏర్పాటు చేసిన ఆర్.ఓ. ప్లాంట్ పని చేయకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఖర్చు పెట్టి ఏర్పాటు చేసిన ప్లాంట్ వాడకంలో లేకపోవడం బాధాకరమని పేర్కొంటూ, వెంటనే అది పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.హాస్టల్ గదుల్లో కిటికీలు సరిగా పనిచేయకపోవడం, తాళాలు లేని పరిస్థితులు కలెక్టర్ దృష్టికి వచ్చాయి. తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.హాస్టల్ చుట్టూ చెత్త, చెదారం వేస్తుండటంతో దుర్వాసన వస్తోందని, దోమల సమస్య పెరిగిందని విద్యార్థులు కలెక్టర్‌కు విన్నవించగా, వెంటనే యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్‌ను ఫోన్ ద్వారా ఆదేశించి పరిసరాలను శుభ్రం చేయించాలని చెప్పారు.

# అక్రమంగా తరలిస్తున్న గోవుల లారీ పట్టివేత

*చౌటుప్పల్, జూన్ 27 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం వలిగొండ క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానిత లారీలో అక్రమంగా తరలిస్తున్న పశువులను పోలీసులు గుర్తించారు. టిజి12టి 4906 లారీలో సుమారు 50 పశువులను ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా శ్రీకాకుళం జిల్లా నర్సంపేట సంతలో కొనుగోలు చేసి హైద్రాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్నారని పోలీసులు తెలిపారు. అతి కురాతకంగా పశువులను ఒక్కదానిపై ఒక్కటి వేసి మేత వేయకుండా క్రూరంగా తరలిస్తున్నారు. లారీ డ్రైవర్ మహ్మద్ జాహుల్, క్లీనర్లు కొత్త రాజారావు, ఉప్పాడ ధర్మారావులను అదుపులోకి తీసుకుని విచారించగా పూర్తి వివరాలు తెలిపారని, పట్టుబడిన పశువులను రాజాపేట మండలం చల్లూరు గ్రామంలోని గోశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ యాదగిరి తెలిపారు.

# వీధి కుక్కలు - కోతుల బెడద నుండి ప్రజల్ని, కాపాడాలి

*గుండాల, మే 27 ప్రభాతవార్త;*

గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధిస్తున్న వీధి కుక్కలు, కోతుల దాడుల వల్ల ప్రజలు, మూగజీవాలు తీవ్రమైన నష్టాలు చవిచూస్తున్నాయని, ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం (జిఎంపిఎస్) జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.గుండాల మండల కేంద్రంలోని వాసవి గార్డెన్ లో శుక్రవారం జరిగిన జిఎంపిఎస్ మండల సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సింహ్మా మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో కుక్కల దాడులకు గురై పశువులు మరణించడం, గొర్రెలను కాపాడే కాపరులు భయాందోళనకు లోనవుతున్న దుస్థితిని వివరించారు.కుక్కల దాడుల్లో మృతి చెందిన గొర్రెలకు నష్టపరిహారం ఇవ్వాలని,గొర్రెలు మృతిచెందిన ప్రతి కేసులో ప్రభుత్వం కనీసం రూ.10,000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.పశుపాలకుల కోసం గ్రామంలోని ప్రభుత్వ భూములు, బంచరాయి, పోరంబోకు భూముల్లో షెడ్లు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించాలని,గొర్రెలు, మేకలకు ఉచిత ఇన్సూరెన్స్ చేయాలనిజీవో నెంబర్ 559 ప్రకారం ప్రభుత్వ భూముల్లో గొర్రెలు మేపుకోవడానికి హక్కు కల్పించబడిన నేపథ్యంలో, దాన్ని గ్రామ స్థాయిలో అమలు చేయాలని నర్సింహ్మా పేరొ 2న్నారు.దొంగతనాల నుండి గొర్రెలను కాపాడేందుకు మండల వద్ద పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయ ాలని,గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి అని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీ పథకాన్ని వెంటనే ప్రార ంభించాలని,



అలాగే చనిపోయిన గొర్రెల కాపర్లకు ఎక్స్ గ్రేషియా రూ.10 లక్షలు చెల్లించాలి అని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి మద్దేపురం రాజు, మాదరబోయిన నడిపి మల్లయ్య, బండ బుగ్గ రాములు, కాలి మల్లయ్య, దేవనబోయిన గోపాల్, కాలి దర్గ మల్లేశం, బట్టమేకల సత్తయ్య, కంబాల దేవేందర్, జిట్ట సత్తయ్య, ననుబాల రాజు, సీత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రజకులు ఐక్యతగా ఉండి హక్కుల సాధన కోసం పోరాడాలి



తిరుమలగిరి జూన్ 27 ప్రభాతవార్త.

రజకులు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం పోరాడుతూనే రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు అన్నారు తిరుమలగిరి పట్టణంలోని శుక్రవారం నాడు మండల రజక సంఘం నూతన కమిటీ ఏర్పడిన సందర్భంగా కమిటీ సభ్యులను ఘనంగా ఆయన సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో రజక సామాజిక వర్గం వారు పది లక్షల మంది ఉన్న రాజకీయంగా ఒక ఎమ్మెల్యే మాత్రమే ఉన్నారని, జనాభా దామాషా ప్రకారం ఐదుగురు ఎమ్మెల్యేలు, ఒక రాజ్యసభ, ఒక ఎంపీ తో పాటు రెండు ఎమ్మెల్సీలు ఉండాలని అన్నారు. రాష్ట్రంలో రజకులు విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో మన ప్రాతినిధ్యం ఉండాలంటే సంఘటితంగా ఉండి ప్రభుత్వాల పైన పోరాడి హక్కులను సాధించుకోవాలని అన్నారు.. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు పరచకపోతే బీసీలు రాజకీయంగా నష్టపోతారని, గతంలో తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత పెరియర్ రామస్వామి ఉద్యమాన్ని చూసి అప్పటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు పై ఒత్తిడి తీసుకొచ్చి రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి 69 శాతం రిజర్వేషన్లు అమలుపరచడం జరిగిందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏ. రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధానమంత్రి తో వత్తిడి తీసుకొని వచ్చి స్థానిక సంస్థల బిల్లు ఆమోదం పొందే విధంగా కృషి చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షులు పులిమామిడి సోమయ్య, గౌరవ అధ్యక్షులు అవనగంటి నరసయ్య, రజక సంఘం ఉపాధ్యక్షులు వడపల్లి సోమనర్సయ్య, పులిమాటి వెంకన్న, దామర జల్లయ్య, మండల కోశాధికారి పూరెల్ల వెంకన్న, ప్రచార కార్యదర్శి సట్టు నరసయ్య, మడిపెద్ద యాకన్న నల్ల తీగల శేషగిరి పాలెపు వెంకన్న, దామెర నరేష్, పోరెళ్ళ లక్ష్మయ్య, భోనగిరి ముత్తయ్య, మెతుకు అంజయ్య, పులిమామిడి బిక్షం, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం బీసీ సంక్షేమ సంఘం నాయకులు చింతకింది సోమనారాయణ, సుంకరి కిరణ్, ముద్దంగుల యాదగిరి,పాల్గొన్నారు.

# ఉమేష్ కుటుంబానికి ఆర్థిక సాయం



తిరుమలగిరి జూన్ 27 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని తాటిపాము గ్రామంలో అభ్యుదయ యువజన సమైక్య యూత్ సభ్యులు కారుపోతుల ఉమేష్ గత కొన్ని సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో అనారోగ్య రీత్యా మరణించడం జరిగింది. వారి కుటుంబానికి చేయూతగా అభ్యుదయ యువజన సమైక్య యూత్ సభ్యులందరూ కలిసి 25000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కారుపోతుల ఉమేష్ కుమార్తె మనస్విని పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది. రేపు భవిష్యత్తులో కూడా యూత్ సభ్యులు వారి కుటుంబానికి అండదండగా ఉంటామని తెలియజేశారు కార్యక్రమంలో పాల్గొన్నవారు యూత్ అధ్యక్షులు రేగుల మహేందర్ మాజీ అధ్యక్షులు కాకర్ల రమేష్,బోయపల్లి కిషన్,దయా యాదవ్,కోల మహేష్,యూత్ ఉపాధ్యక్షులు పాలబిందెల ఉమేష్, ప్రధాన కార్యదర్శి కారుపోతుల సంతోష్ కుమార్,పయ్యంల దిలీప్, పయ్యంలా సురేష్,కోల మల్లేష్,చెరుకు శ్రీను,దోర్నాల కృష్ణ,నక్క నాగరాజు,బేతు ప్రవీణ్,కొడిదల లింగయ్య,కొడిదల అంజి,పాక యాకన్న,పాక రమేష్,పాలబిందెల రాజు,పాక మహేష్,నక్క మహేష్,కోల వేణు,శీరీ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో తుర్కపల్లి ఏఎస్ఐ కి గాయాలు

భువనగిరి జూన్ 27, ప్రభాతవార్త.



యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ రోడ్డు లోని సైదాపురం కమాన్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తుర్కపల్లి ఏఎస్ఐ ప్రభాకర్ నాయుడుతోపాటు పలువురికి గాయాలయ్యాయి. ఉదయం 9 గంటల ప్రాంతంలో మల్లాపూర్ గ్రామ శివార్లలోని సైదాపూర్ కమాన్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్విఫ్ట్ డిజైర్ కారు (రిజిస్టర్ నం. 4248) ఎదురుగా వస్తున్న మరో వాహనాన్ని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. స్విఫ్ట్ డిజైర్ కారులో ఎం. తుర్కపల్లి నుండి యాదగిరిగుట్టకు వెళుతుండగా, ఎ. ఎస్. ఐ. బి. ప్రభాకర్ నాయుడు, సోమోల్ల వెంకటేష్ (మాజీ 9వ వార్డు సభ్యుడు), బండారి యాదగిరి, బోడ నవీన్ కుమార్ (కారు డ్రైవర్, యజమాని) ఉన్నారు. ఈ నలుగురూ ఎం. తుర్కపల్లి మండల కేంద్రానికి చెందినవారు. అట్టి వాహనం యాదగిరిగుట్ట నుండి తుర్కపల్లికి వెళుతున్న మరో కారును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఎ ఎస్ ఐ ప్రభాకర్ నాయుడు, సోమోళ్ల వెంకటేష్ లకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో వారిని వెంటనే మెరుగైన చికిత్స కోసం యశోద ఆసుపత్రికి తరలించారు. కారు వెనుక కూర్చున్న బండారి యాదగిరి, బోడ నవీన్ కుమార్ లకు స్వల్ప గాయాలు అయ్యాయి చికిత్స కోసం భువనగిరిలోని ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. ప్రమాదంలో చిక్కుకున్న కారు ప్రస్తుతం ఎం. తుర్కపల్లిలో నివసిస్తున్న ఎ ఎస్ ఐ ప్రభాకర్ నాయుడుకు చెందినదని సమాచారం. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

నూతనకల్ .. జూన్ 27 ప్రభాతవార్త.



.నూతనకల్ మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి జన్మదిన సందర్భంగా అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ పశువుల అశోక్ యాదవ్ మాట్లాడారు ఈ కార్యక్రమంలో మూడు మోహం నాయక్ మరికంటే అశోక్ ఉడుగుల బుల్లేష్ విద్యార్థులు ఉన్నారు

# ఆహార పరిరక్షణ విభాగం, ప్రత్యేక తనిఖీ

సూర్యాపేట టౌన్, జూన్ 27, ప్రభాతవార్త



:పట్టణంలోని ఆహార భద్రత మరియు పరిశుభ్రతపై అవగాహన కల్పించడానికి మొబైల్ ల్యాబ్ ద్వారా ఆహార పదార్థాలను పరీక్షి ంచి కల్తీని నిరోధించడంలో సహాయపడుతుంది, అలాగే ప్రజలకు ఆహార భద్రత గురించి అవగాహన కల్పించడానికి, సురక్షి తమైన ఆహార పద్ధతులను ప్రోత్సహించడానికి కూడా ఉపయోగపడుతుంది. ఆహార పరిరక్షణ ప్రమాణాల ప్రాముఖ్యతను ప్రజల్లో పెంపొందించాలనే లక్ష ్యంతో, యాదాద్రి జోన్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి ఆదేశాల మేరకు, సూర్యాపేట ఫుడ్ సేఫ్టీ అధికారి బి. ప్రభాకర్, నల్లగొండ పుడ్ సేఫ్టీ అధికారి, ఎన్. శివ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న 30 ఆహార వ్యాపార స్థావరాలపై నూనె, కారం, పసుపు, మసాలా, టీ పొడి మరియు పాల నాణ్యత ప్రమాణాలను నిర్ధారణ పరీక్షల కు ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించారు,ఈ తనిఖీల్లో హోటళ్లు, టీ స్టాల్స్, కాఫీ షాపులు వంటి ఆహార విక్రయ కేంద్రాల్లో నమూనాలు సేకరించబడ్డాయి. ఆహార పరిరక్షణ ప్రమాణాలను నిరక్ష ్యం చేస్తే ప్రజల ఆరోగ్యానికి హానికలిగించే ప్రమాదం ఉన్నదని అధికారులు హోటల్ యజమానులను హెచ్చరించారు. దీర్ఘకాలిక వినియోగం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులకు దారితీయవచ్చని ప్రజలకు వివరించారు. జిల్లా ఆహార పరిరక్షణ విభాగం, కల్తీ ఆహార పదార్థాలు ప్రజారోగ్యానికి ముప్పుగా మారే అవకాశం ఉండటంతో, వ్యాపారులు నిబంధనలు పాటించాలని అవగాహనా కల్పించారు. ప్రజలు కూడా అనుమానాస్పదమైన ఆహార ఉత్పత్తులపై జిల్లా ఆహార పరిరక్షణ శాఖకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆహార పరిరక్షణను బలోపేతం చేయడం కోసం జిల్లాలో ఈ తరహా డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని యాదాద్రి జోన్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ శ్రీమతి వి. జ్యోతిర్మయి తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎం వెంకటపతి, టి సంతోష్, ఏ మహేష్, సహాయ సిబ్బంది పాల్గొన్నారు...

# మహిళలకు అండగా సఖి కేంద్రం

నాగారం జూన్ 27 ప్రభాత వార్త

మహిళలకు సఖి కేంద్రం అండగా నిలుస్తుందని సూర్యాపేట సఖి కేంద్రం కౌన్సిలర్ శైలజ అన్నారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామ పరిధిలోని పత్తి చేలలో పనిచేసే కూలీలకు సఖి కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. గృహహింస, వరకట్నం,పనిచేసే చోట లైంగిక వేధింపులు, ఆడపిల్లల అమ్మకం, ఆడపిల్లల అక్రమ రవాణా, ఇతరుల నుంచి సమస్యలు ఎదుర్కొనే అతివలు బాలికలకు భరోసా కల్పిస్తున్నామని అన్నారు.కౌన్సిలింగ్ నిర్వహిస్తూ అవసరమైన వారికి పోలీసుల సేవలు న్యాయపరమైన సేవలు ఉచితంగా అందిస్తూ మహిళలకు భరోసాగా సలహాదారులుగా ఉంటున్నామని సూచించారు. మహిళలకు ఏ కష్టం వచ్చినా హెల్ప్ లైన్ నెంబర్ 181 కు కాల్ చేసి సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేస్ వర్కర్ పి.భవాని మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు

మేళ్లచెరువు జూన్ 27 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్రనామ కు ంకుమార్చనలు, పాలాభిషేకములు, సహస్రనామ అర్చనలు, శుక్రవారాభిషేకములు, మంగళ హారతులు, దైవ నామస్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వ పాలన

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి16.08 కోట్ల రూపాయల హెచ్ఎండిఏ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

*బీబీనగర్, జూన్ 27 (ప్రభాత వార్త):*





పేదల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రజా పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని బీబీనగర్, గూడూరు, కొండమడుగు, మహాదేవపురం, రాయరావుపేట్, నెమరగోముల గ్రామాలలో హెచ్ఎండిఎ నిధులు 16.08 కోట్లు మంజూరు కావడంతో స్థానిక నాయకులతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకులు పది సంవత్సరాలు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి కల్వకుంట్ల కుటుంబం మాత్రం అభివృద్ధి చేసుకున్నారు అని విమర్శించారు. కూతురు లిక్కర్ స్కాం , తండ్రి కాళేశ్వరం పేరుతో కమిషన్లు, కొడుకు ఫోన్ టాపింగ్ లు చేస్తుండడంతో ప్రజలు విసుకు చెంది ప్రజలు మార్పు కోరుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడి రెండు సంవత్సరాల వ్యవధిలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్లు లోపు ఉచిత కరెంటు, సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డుల పంపిణీ చేస్తుందని. అదేవిధంగా బునాదిగాని, పిలాయిపల్లి, ధర్మరెడ్డి కాలవలకు 500 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గత పది సంవత్సరాలలో ఏ ఒక్కరికీ రేషన్ కార్డులు కానీ, డబల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చిన దాఖలాలు లేవు అని అన్నారు. అయినా ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులకు విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రాజకీయం కోసం నిచానికి దిగిందని ప్రతిపక్ష నాయకుల ఫోన్లు, జడ్జీల ఫోన్లు, కుటుంబ సభ్యుల ఫోన్లు కూడా వినడం దారుణమని మండిపడ్డారు. పదేళ్లపాటు టిఆర్ఎస్ పాలనలో నానా ఇబ్బందులు పడ్డామని, తెలంగాణ ప్రజలు మార్పు కోరుకొని ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని అన్నారు. ప్రజలు ఆశించినట్టు ప్రజా పాలన లో అభివృద్ధి సంక్షేమం దిశగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, సినియర్ నాయకులు గడ్డం బాల్ రెడ్డి, గోలి నరేందర్ రెడ్డి, సందిగారి బసవయ్య, టంటం లక్ష్మయ్య, కడెం రాజేష్ బాబు, పంజాల వెంకటేష్ గౌడ్, దండెం ప్రభాకర్, బెజ్జంకి నరేంధర్ రెడ్డి, బెండె ప్రవీణ్, నెల్లుట్ల శ్రీశైలం, లింగేష్, రామసాని నివాస్ రెడ్డి, ఆల్వ రామకృష్ణారెడ్డి, కొండలు, పండాల రమేష్ గౌడ్, తుపెల్లి కొండల్ రెడ్డి, పంజాల ఆంజనేయులు గౌడ్, భాష బోయిన పెంటయ్య, వాకిటి సంజీవరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి, గూడూరు నిఖిల్ రెడ్డి, పంజాల శ్రీనివాస్ గౌడ్, కోలను నిఖిల్ రెడ్డి, సోమ శివ కుమార్, దూడల మధు, ఉప్పలంచి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారి ఆలయంలో ఆండాలమ్మ వారికి అంజలి సేవ

*భువనగిరి, జూన్ 27 (ప్రభాత వార్త):*



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కొండపైఅనుబంధ దేవాలయమైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని చండీ హోమం ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారులు, వేదమంత్రోచ్చారణల మధ్య గణపతి ఆరాధనతో హోమ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హోమద్రవ్యాలు సమర్పించి పూర్ణాహుతి నిర్వహించారు. ఈ హవనంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి మొక్కులు తీర్చుకున్నారు. అండాల్ అమ్మవారికి ఊంజలి సేవ : శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ తిరు వీధిలో ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం అద్దాల మండపంలో అమ్మవారిని అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు. శుక్రవారం సందర్భంగా యాదగిరిగుట్ట దేవస్థానానికి వివిధ కైంకార్యాల ద్వారా 15, 54,417 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వివరించారు. శ్లోకాల సూచిక బోర్డుల ఏర్పాటు :భక్తుల సౌకర్యార్థం దేవస్థానం నందు వివిధ స్థలములలో శ్లోకములు గల బోర్డులు సూచిక బోర్డులు, సూచనల బోర్డులు ఏర్పాటు చేసారు. బోర్డులు సంబంధిత స్థలములలో అమర్చుటకు ఆలయ ఈవో కమిషనర్ వెంకట్రావు చర్యలు తీసుకున్నారు.

# విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి

**విద్య ద్వారానే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యం**

**నిరుపేద వర్గాలకు నాణ్యమైన ఉచిత విద్యే లక్ష్యం**

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 27 (ప్రభాతవార్త)*



హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో విద్య అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖమంత్రి కెప్టెన్ నల మాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలో రూ.7.25 కోట్లతో జూనియర్, రూ.4.65 కోట్లతో డిగ్రీ కళాశాలల భవన నిర్మా ణాలకు శంకుస్థాపన కార్యక్రమం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌లతో కలిసి నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో అన్ని రంగాల అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు, మేధావులు ప్రభుత్వంతో కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. హుజూర్‌నగర్ నియోజకవర్గకేంద్రంలో ఉన్నత వర్గాల పిల్లలు ఏ విధమైన విద్యను పొందుతున్నారో అలా అన్ని మౌలిక సౌక ర్యాలతో ఉన్నత విద్య పూర్తి చేసేలా జూనియర్, డిగ్రీ కళాశాలలతో పాటు ఇంటిగ్రేటెడ్, మైనార్టీ గురుకుల పాఠశాలలను తీర్చిదిద్దుతున్నట్లు ఆయన తెలిపారు. గతంలో ఎంపిగా ఉన్న సమయంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.6 లక్షలతో కంప్యూటర్లు, ప్రింటర్లు అందించారని తెలిపారు. అలాగే మైనార్టీ గురుకుల పాఠశాలకు త్వరలో నూతన భవన నిర్మాణం చేపడతానని, ప్రస్తుతం పాఠశాలకు అవసరమైన జంబో క్యాన్లు, కంప్యూటర్లు, ప్రింటర్లు, విద్యా ర్థుల తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్ అందిస్తానని అన్నారు. కళాశాల విద్యార్థులను చూస్తే తన బాల్యం గుర్తుకు వస్తుందని 16 సంవత్సరాల వయసులో ఇంటర్ పూర్తికాగానే మిలటరీలో చేరి మిగ్ 21, 23 యుద్ధ విమానాల పైలట్‌గా శిక్షణ పొంది చైనా, పాకిస్తాన్ బోర్డర్‌లో పని చేశానని ఈ సమయంలో మిలటరీ కళాశాలల్లో డిగ్రీ పూర్తి చేసినట్లు తెలిపారు. విద్యాభివృద్ధితో పేదరికం నుంచి బయటపడి ఉపాధి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు విద్యార్థులం దరికీ మంచి విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గకేంద్రంలో ఉన్న పాఠశాల, కళాశాలలో మంచి మార్కులు పొందిన మొద టి స్థానం పొందిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా ప్రత్యేకంగా తాను బంగారుపతకం అందిస్తానని తెలిపారు. నియోజకవర్గంలో సాగు, త్రాగునీరు, రహ దారుల నిర్మాణంతోపాటు రైల్వేలైన్ మంజూరు, అలాగే చివరి భూముల రైతులకోసం కోట్లాది రూపాయలతో లిఫ్టలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపా రు. పేదలకు కాంగ్రెస్ ప్రభు త్వం సన్నబియ్యం అందించిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలకే దక్కుతుందని అన్నారు. స్థానిక నాయకులకు నామినేటెడ్ పద వులు అందించి వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిగ్రీ, జూనియర్, మైనార్టీ గురుకుల పాఠశాలల ప్రినిపాల్స్ ఎస్.రా మారావు, జి.శ్రీనివాస్,ఎస్‌కె.రహనాలు మాట్లాడుతూ తమ విద్యా సంస్థలకు నిధులు, వసతులుకేటాయించినందుకు శాలువా, పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ రాధికా అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ రావు,ఈడబ్ల్యుఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.శైలజ,ఎడ్యుకేషన్ వెల్ఫేర్ డిప్యూటి ఇంజనీర్ రమేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, ఎరగాని నాగన్నగౌడ్,సాముల శివారెడ్డి,గుండు రామాంజిగౌడ్,లచ్చుమళ్ల నాగేశ్వరరావు,కోడి మల్లయ్య,గెల్లి రవి,దొంగరి వెంకటేశ్వర్లు,గూడెపు శ్రీనివాస్, సుంకరి శివరా ంయాదవ్,ఆదూరి కిశోర్‌రెడ్డి,సింగారపు సైదులు,గల్లా వెంకటేశ్వర్లు,కోడి ఉపేందర్,చప్పిడి సావిత్రి,డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి,సిఐ జి.చరమందరా జు,ఇతర ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత**



*మిర్యాలగూడ జూన్ 27 ప్రభాతవార్త*

గర్భిణీలు అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ సిడిపిఓ మమత కోరారు. ప్రాజెక్ట్ పరిధి ఇస్లాంపురం సెక్టార్ లోనీ సుభాష్ నగర్ 2లో శుక్రవారం సీమంతం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ గర్భం దాల్చిన వెంటనే అంగన్వాడి కేంద్రంలో పేరు నమోదు చేయించుకొని ప్రతిరోజు కేంద్రంలో నిర్వహించే ఆరోగ్యలక్షి భోజనాలకు హాజరై అనుబంధాహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రతినెల ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ గర్భంధరించిన రోజు నుండి ప్రసవమయ్యే వరకు ఒక గర్భిణి 12 కేజీల బరువు పెరగాలని ఐరన్ టాబ్లెటు వేసుకుంటూ హిమోగ్లోబిన్ 12 శాతం ఉండేలా చూసుకోవాలని సాధారణ ప్రసవమయ్యే విధంగా తయారవ్వాలని, ప్రసవమైన నాటి నుండి బిడ్డకు 6నెలల వరకు ఎటువంటి పానీయాలు ఇవ్వకూడదన్నారు. కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, 7వ నెల నుండి అనుబంధ ఆహారం అందిస్తూ 2సంవత్సరాల వరకు బిడ్డకు తల్లి పాలు కొనసాగించించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె.నాగమణి, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ టి.కవిత,అంగన్వాడీ టీచర్లు నర్మద, చిన్న పి.లత, ఆశ వర్కర్ అనిత, గర్భిణీలు కిషోర బాలికలు పెద్దలు పాల్గొన్నారు.

# రేణికుంట పాల చైర్మన్ గా పోసుగొండ మధు

*రాజపేట జూన్ 27 ప్రభాతవా ర్త*

రాజాపేట మండలం రేణికుంట నార్మల్ మదర్ డైరీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన చైర్మన్ పోసుగోండ మధు ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా డైరెక్టర్లు కోరే వీరయ్య పుప్పాల సిద్ధులు లను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రామచంద్రారెడ్డి పోలీసుల సహకారంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా నూతన చైర్మన్ పోసుగొండ మధు మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చొరచూపుతానని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ బీర్ల ఐలయ్య సహకారంతో పాల సెంటర్ అభివృద్ధికి ముందుండి సహకరిస్తానని ఆ ఎన్నికకు సహకరించిన పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం సభ్యులకు డైరెక్టర్లకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇరుపక్షాల రాజీతో పాల సొసైటీ ఎన్నిక : ఇరుపక్షాల మధ్య గత కొంతకాలంగా జరుగుతున్న కోర్టు కేసు విషయంలో రాజీ కుదరడంతో ఎన్నిక సజావుగా జరిగింది. రేణికుంట పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం చైర్మన్ గా పోసుగొండ మధు..రేణికుంట పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘానికి ఎన్నికల అధికారి రాపోలు రామచంద్ర రెడ్డి ఎన్నికలు నిర్వహించారు. పోసుగొండ మధును సెంటర్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోగాడైరెక్టర్లు గా కోరె వీరయ్య, పుప్పాల సిద్ధులు ఎన్నుకోగాఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు చింతలపూరి



వెంకటరామిరెడ్డి, బోర్డు డైరెక్టర్లు కోరే కృష్ణ, బుడిగ శ్రీను, కోరే వసంత, రావుల వసంత, రంగాల్ల బాలరాజు, గుర్రం ఇస్తారీ, పుప్పాల సిద్ధులు,, పాడి రైతులు రంగ మైస గౌడ్, కొక్కొండ సిద్దులు, దయ్యాల రాజు, కాలే బాలరాజు, పొసుగోండ బాలయ్య, పోస గోండ రాములు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



*తుర్కపల్లి, జూన్ 27 ప్రభాత వార్త*

త్తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000 2001 సంవత్సర పదవ తరగతి పూర్వ విద్యార్థులు శుక్రవారం ఘనంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చదువు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఒకరు ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలకు గీత పాలన చేయుటకు మైక్ సెట్ ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భూక్య రవీందర్ నాయక్, మంతపురి నరేష్, రేఖల పోశయ్య, పంది మధు శంకర్, దిరావత్ బాలకృష్ణ, పాముల కృష్ణ, దిరావత్ రవీందర్, చంద్రమోళి, రాజిరెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీలత ,బి పాషా, వరలక్షి ్మ, సంతోషిని, మంజుల, బాలమణి, తదితరులు పాల్గొన్నారు

## మహిళల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

*నడిగూడెం, జూన్ 27, ప్రభాత వార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాలకు గుర్తించి పనిచేయడంతో పాటు స్త్రీలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడంలో అత్యధిక ప్రాధాన్యత నిస్తుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి, ఉపాధి హామీ భవన ఆవరణలో స్త్రీలు,పురుషులకు సౌకర్యార్థం వేరు వేరుగా సామూహిక మరుగుదొడ్ల నిర్మాణమునకు తాహసిల్దార్ సరితతో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం మాట్లాడుతూ ఉపాధి హామీ నిధుల నుండి రూ 2.10 లక్షలు,15వ ఫైనాన్స్ నిధుల నుండి రూ 90 వేలు మొత్తం రూ. 3 లక్షలు అంచనా వ్యయంతో ఇట్టి మరుగుదొడ్లను నిర్మించుటకు ప్రభుత్వం స్వీకారం చుట్టడం ఎంతో సంతోషకరమన్నారు. మండల కేంద్రంలో సామూహిక మరుగుదొడ్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి, సామూహిక మరుగుదొడ్లు నిర్మించడం పట్ల ప్రజల పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో హరిసింగ్, ఏపీఓ రవి,ఏపీఎం రామలక్షీ ్మ ,ఈసీ వై శ్రీనివాసు,టీఏ సురేష్,సీవో విజయ్ సంఘమిత్ర అధ్యక్షురాలు సరిత, ఉపాధ్యక్షురాలు విజయకుమారి , జ్యోతి,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

*మేళ్లచెరువు జూన్ 27 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఓపెన్ స్కూల్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్, ఇంటర్ విద్యార్థులకు 2025..26 సంవత్సరమునకు గాను అడ్మి షన్లు ప్రారంభమయ్యాయని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ కాకుమాను వెంకటరెడ్డి, సహాయ కోఆర్డినేటర్ శ్రీమన్నారాయణ శుక్రవారం తెలిపారు. వివిధ కారణములతో చదువులు మధ్యలో నిలుపుదల చేసినవారు ఈ సదవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. 10వ తరగతి అడ్మిషన్ కోసం చదువుకున్న రికార్డుల షీట్, టిసి, ఆధార్‌కార్డు, కులధృవీకరణ పత్రం, ఫొటో జతపరచాలన్నారు. ఇంటర్ అడ్మిషన్ల కోసం 10వ తరగతి పాస్ మెమో, టిసి, కులధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, ఫొటోతో జతపరిచి అడ్మిషన్లు పొందవచ్చని అన్నారు. ఇంకా వివరాలు కావ లసిన వారు సెల్ః 9989787189, 9948646620 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## సిఐ , సిబ్బందిని అభినందించిన ఎస్పి

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 27 ప్రభాతవార్త*



ఒక కేసులో జైలుశిక్ష అనుభవిస్తూ పెరోల్‌పై వచ్చి 6 సంవత్సరాలుగా పోలీస్‌లకు దొరక్కకుండా తప్పించుకు తిరుగుతున్న ఖైదీ బొడ్డు తిరపతిని చాకచ క్యంతో అరెస్ట్ చేసిన కేసులో భాగంగా సిఐ జి.చరమందరాజు, మఠంపల్లి పోలీస్‌లు, ఐటి కోర్ సిబ్బందిని జిల్లా ఎస్పీ నర్సింహ శుక్రవారం అభినందిం చారు. ఐజి కార్యాలయం ద్వారా మెడిటోరియస్ సర్వీస్ రివార్డును ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నర్సింహ, అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి, డీఎస్పీశ్రీధర్‌రెడ్డి లు అందించి విధులలో కనబరిచిన ప్రతిభను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమంగా మట్టి తరలించిన 23 టిప్పర్లపై కేసు నమోదు

*రాజపేట, జూన్ 27 ప్రభాతవార్త*

రాజపేట మండలం చల్లూరు రెవెన్యూ పరిధిలోని మల్పవానికుంట పరిధిలో అక్రమంగా మట్టి తరలిస్తున్న 23 టిప్పర్లపై శుక్రవారం రాజపేట ఎస్సై అనిల్ కుమార్ కేసు నమోదు చేశారు. ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సంబంధిత వ్యక్తుల ఆరా కోసం దర్యాప్తు ప్రారంభించారు.

## ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన విజయదుర్గ

*నేరేడుచర్ల జూన్ 27 ప్రభాతవార్త*



నేరేడుచర్ల లోని విజయదుర్గ ఆలయంలో శుక్రవారం అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు, ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసచార్యుల ఆధ్వర్యంలో పూలమాలలతో పట్టు వస్త్రాలతో ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని నేరేడుచర్ల పట్టణ భక్తులతోపాటు పరిసర ప్రాంత భక్తులు అత్యధిక సంఖ్యలో దర్శించుకున్నారు, భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ పర్యవేక్షి ంచారు.

## పారుపల్లి పాల చైర్మన్ గా బిక్షపతి

*రాజపేట జూన్ 27 ప్రభాతవార్త*



రాజాపేట మండలం పారుపల్లి పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయ సహకార సంఘం చైర్మన్ గా గ్రామానికి చెందిన కాలే బిక్షపతి శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. డైరెక్టర్లు గా చీర లావణ్య, వంచ నగేషమ్మ లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారం అందిస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూకంటి వీరయ్య, కాలే నరసింహులు, మోత్కుపల్లి ప్రవీణ్, సీతాల వీరయ్య, డైరెక్టర్లు మహేష్, నాగులు వీరయ్య, బాలరాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత రైతులపై చిన్న చూపు తగదు



*రాజపేట, జూన్ 27 ప్రభాతవార్త*

అధికారంలో ఉన్నప్పుడైనా, అధికారం కోల్పోయినా దళితులపై రైతులపై గొంగిడి దంపతులు నిర్వహిస్తున్న కక్షపూరిత పనులు తగదని ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్, మోత్కుపల్లి ప్రవీణ్ లు అన్నారు. శుక్రవారం రాజాపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దళితుల పట్ల దళిత రైతుల పట్ల గొంగిడి దంపతులు ఎప్పుడు కక్షపూరిత చర్యలు చేపడుతూనే ఉన్నారని ఇది అన్యాయం అన్నారు. చల్లూరు లోని దళిత రైతుల పట్టా భూములలో చేపల చెరువు కోసం మట్టిని తొలగించగా అట్టి విషయాన్ని రాజకీయం చేస్తూ లేనిపోని అబాండాలు వేస్తున్నారని దళిత రైతులకు గొంగిడి మహేందర్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో మండలంలో తిరుగనీయమని హెచ్చరించారు. టిఆర్ఎస్ పార్టీకి దళితులంటే వివక్ష అని ఆయన ఆరోపించారు. రాజకీయంగా కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోలేక బీర్ల ఐలయ్యను ఎదుర్కొనే ధైర్యం లేక చిల్లరగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి, మాజీ సర్పంచి అంకతి బాలయ్య, నాగరాజు,నాగిర్తి రాజిరెడ్డి, శీతాల వీరయ్య, రావుల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తా : బీర్ల

*రాజపేట జూన్ 27 ప్రభాతవా ర్త*



గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుండగా ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు అబాండాలు వేస్తున్నారని వాటిని నిరూపిస్తే రాజకీయ సన్యాసానికి సిద్ధమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సర్పంచుల ఫోరం కార్యదర్శి బీర్ల శంకర్ సవాల్ చేశారు. శుక్రవారం ఆయన రాజపేట విలేకరుల తో మాట్లాడారు. చల్లూరు రెవెన్యూ పరిధిలోని మట్టి తరలింపు విషయంలో బీర్ల బ్రదర్స్ అయిన తనకు తన సోదరుడు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు సంబంధం ఉందని చెప్పడం సబబు కాదని నిరూపించాలని సవాల్ చేశారు. ఓర్వలేక ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు, అనవరసమైన రాద్ధాంతం చేస్తూ రాజకీయంగా ఎదుర్కోలేక గొంగిడి మహేందర్రెడ్డి బదినామ్ చేయడం మానుకోవాలన్నారు. ఆలేరుకు ముఖ్యమంత్రిని తీసుకొచ్చి సగం క్యాబినెట్ కూడా రప్పించిన బీర్ల ఐలయ్య 1500 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం గొంగిడి దంపతులు జీర్ణించుకోవడం లేదన్నారు. చల్లూరు మట్టి తరలింపు సంఘటనపై తమకు సంబంధం ఉందని నిరూపిస్తే తాను దేనికైనా సిద్ధమని, నిరూపించకపోతే దేనికి సిద్ధపడతారని ఆయన సవాల్ విసిరారు. బీర్ల ఫౌండేషన్ పేరుతో, ఎమ్మెల్యే హోదాలో ప్రజాసేవ చేస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్న బీర్ల ఐలయ్య పై తనపై ఓర్వలేని విమర్శలు మానుకోవాలని లేకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు మరోసారి బుద్ధి చెబుతారన్నారు.